ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 02, ఫిబ్రవరి 2025 16 పేజీలు


5వ పేజీలో...

## జిల్లాలో ఆపరేషన్ స్మైల్-IIవ విడతలో 40 మంది బాలకార్మికులకు విముక్తి

- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు


2వ పేజీలో...

# శాసనమండలి ఎన్నికలకు.. పకడ్బందీ ఏర్పాట్లు

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి

ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ

ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :
శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి నల్గొండ ,ఖమ్మం ,వరంగల్ జిల్లాల ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా



# మావోయిస్టులకు.. ఎదురుదెబ్బ

చర్ల : ఫిబ్రవరి 01, ( ప్రభాతవార్త )
ఛత్తీస్‌గఢ్ మావోయిస్టులకు వరస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇటీవల పూజర్ కాంకేర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో 12 మంది మావోయిస్టులు చనిపోయిన విషయం తెలిసిందే.. బీజాపూర్ జిల్లా గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవి ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న నిఘా వర్గాల సమాచారం మేరకు డిఆర్జీ ఎస్టీఎఫ్ కోబ్రా 202 సిఆర్ పిఎఫ్ 222 బలగాలు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి.ఈ క్రమంలో శనివారం ఉదయం భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువురి మధ్య హోరాహోరీగా కాల్పులు జరిగాయి.ఈ కాల్పుల్లో ఎనిమిది మంది మావోయిస్టులు చనిపోయారు. కాల్పుల అనంతరం ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టిన భద్రతా బలగాలకు భారీగా ఆయుధాలు లభ్యం అయ్యాయి. ఇన్సాస్ రైఫిల్ బిజిఎల్ లాంఛర్లు సహ అనేక ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.ఇంకా అడపాదడపా ఎదురుకాల్పులు జరుగుతున్నట్లు సమాచారం.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్
ఎనిమిది మంది మావోయిస్టులు మృతి

## వేసవిలో విద్యుత్ డిమాండ్ మేరకు థర్మల్ కేంద్రాలకు బొగ్గు సరఫరా చేయాలి

- రోజుకు 2.6 లక్షల టన్నులకు తగ్గకుండా ఉత్పత్తి, రవాణా జరగాలి
- 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి


16వ పేజీలో...

# సుందరమయంగా కలెక్టరేట్ ఆవరణ

ఖమ్మం, ఫిబ్రవరి1ప్రభాత వార్త :

గ్రీనరీ పెంపు, గార్డెనింగ్ తో సరికొత్త రూపును సంతరించుకున్న కలెక్టరేట్

జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో కలెక్టరేట్‌లో పచ్చదనం ఆహ్లాదకరమైన వాతావరణం


16వ పేజీలో...



# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూటిని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి నల్గొండ ,ఖమ్మం ,వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.

# సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు

## మధ్యాహ్నభోజన నిర్వాహణ సక్రమంగా జరుగాలి

## జిల్లా విద్యాశాఖాధికారి మామిడి జ్ఞానేశ్వర్

**నల్లబెల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

ఉపాధ్యాయులు తమ కర్తవ్య నిర్వాహణను సక్రమంగా నిర్వహించాలని అదేవిధంగా సమయపాలన పాటించకున్నట్లయితే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాధికారి మామిడి జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. మండలంలోని నారక్కపేట జిల్లా పరిషత్ సెంకడరి పాఠశాల రుద్రగూడెం జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలతో పాటు ప్రాథమిక పాఠశాల శనిగరం జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలతో పాటు ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. నారక్కపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను తమ సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకొని రాభోయే పరీక్షల్లో ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా రాయడంతో పాటు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన సూచించారు. రుద్రగూడెం ప్రభుత్వ సెకండరి పాఠశాలలో విద్యార్థులను తమ సమస్యలను అడిగి తెలుసుకోగా మధ్యాహ్నభోజనం నాణ్యతతో లేదని విద్యార్థులు జిల్లా అధికారికి తెలుపడంతో సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయున్ని మందలించడంతో పాటు మధ్యాహ్నభోజనం నిర్వహించే వ్యక్తులను తొలగించి కొత్తవ్యక్తులతో మధ్యాహ్నా భోజనాన్ని అందించే విధంగా చూడాలని ఆదేశించారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో సెలువు పత్రం లేకుండా పాఠశాలకు రాని ఉపాధ్యాయునికి నోటీసును అందించినట్లు ఆయన తెలిపారు. శనిగరం జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో గతంలో పనిచేసిన ప్రధానోపాధ్యాయుడు సుమారు సంవత్సరం న్నర కాలం రికార్డుల నిర్వాహణ సరిగ్గా నిర్వహించకపోగా ప్రస్తుతం పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడికి సరిగా బాధ్యతలు ఇవ్వకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలకు ప్రభుత్వం అభివృద్ధి కోసం పంపిన నిధులను వేరే ఖాతాలోకి మళ్లించి వాటిని బ్యాంకు నుండి తీసుకునే ప్రయత్నాన్ని గుర్తించిన జిల్లా విద్యాధికారి సంబంధిత ఉపాధ్యాయునిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఉపాధ్యాయులు మండలంలోని పలు పాఠశాలల్లో సమయ పాలన పాటించకుండా పాఠశాలకు వచ్చిపోవడం జరుగుతుందని తమ దృష్టికి వచ్చిందని అలా సమయ పాలన పాటించిన ఉపాధ్యాయులపై శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. శనిగరం ప్రాథమిక పాఠశాలలో రికార్డులు తనిఖీ చేసిన జిల్లా అధికారి సంతృప్తి వ్యక్తం చదేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు సమయ పాలన పాటించాలని ఆయన ఆదేశించారు. విధి నిర్వాహణలో నిర్లక్ష్యం వహిస్తే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

-విద్యాధికారి స్పందించినందుకు ధన్యవాదాలు: ఏబీవీఎస్ఎఫ్

గత నాలుగు రోజులుగా ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకుండా విధులకు హాజరువుతున్నారని అదేవిధంగా అక్రమ డిప్యూటేషన్‌లను రద్దు చేయాలని కోరుతూ ఎబివిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ జిల్లా అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన జిల్లా విద్యాశాఖాధికారి ఆకస్మిక తనిఖీలు చేపట్టి రికార్డులు తనిఖీ చేయడం హర్షనీయమని ఆయా సంఘాల నాయకులు జిల్లా విద్యాశాఖాధికారి ధన్యవాదాలు తెలియజేశారు.





# తెలంగాణ రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో పోలీస్ కానిస్టేబుల్ కన్నెరాజు ప్రతిభ

**ఖానాపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

3వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడలలో స్విమ్మింగ్ 100 మీటర్స్ బర్ఫ్లై విభాగంలో కాంస్య పథకాన్ని తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ ఐజి రమేష్‌రెడ్డి చేతుల మీదుగా వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నెరాజు మెడల్‌ను అందుకున్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన స్విమ్మింగ్ 100 మీటర్స్ బటర్‌ఫ్లై విభాగంలో కాంస్య సాధించినందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా(ఐపిఎస్) వరంగల్ పోలీస్ కమీషనరేట్ స్పోర్ట్స్ జట్టు మేనేజర్ ఏసీపీ నాగయ్య, సిమ్మింగ్ ఇంచార్జి ఆర్ఐ (ఎంటివో) శ్రీధర్ పోలీస్ ఉన్నతాధికారులు, క్రీడాకారులు ప్రత్యేకంగా అభినందించారు.



# రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో ములుగు పోలీసుల పతకాల పంట..

## పోలీస్ క్రీడాకారులను అభినందించిన ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపిఎస్

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న మూడవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో ములుగు జిల్లా పోలీసులు పథకాల పంట పండించారు.మూడవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో ములుగు జిల్లా పోలీసులు9 విభాగాల్లో 12 మంది క్రీడాకారులు ఏకంగా 12 పతకాలను సాధించి రికార్డు సృష్టించారు. ఇందులో రెండు బంగారు పతకాలతో పాటు మూడు రజతం, నాలుగు కాంస్యం పతకాలను గెలుచుకున్నారు.

1) 400 మీ. రన్నింగ్(మహిళ) విభాగంలో సరస్వతి బంగారు పతకం,

2) 4..400 మీ. రన్నింగ్ (మహిళ) విభాగంలో అనూష, పూజ లు బంగారు పతకాలు గెలిచారు.

3) రెజ్లింగ్(గ్రీకో రోమన్) విభాగంలో ఆర్ఎస్ఐ రాకేష్ వెండి పతకం,

4) బాస్కెట్ బాల్ విభాగంలో హరీష్ వెండి పతకం,

5) బ్యాడ్మింటన్(మిక్స్డ్ డబుల్స్) విభాగంలో అనిల్ అనూష వెండి పతకం గెలుచుకున్నారు

6) కరాటే విభాగంలో ఆర్ ఐ సంతోష్ కాంస్య పతకం,

7)రెజ్లింగ్ (గ్రీకో రోమన్ ) విభాగంలో ఆర్ఎస్ఐ అశోక్ కాంస్య పతకం,

8) బ్యాడ్మింటన్ (సింగిల్స్) విభాగంలో పిసి అనిల్ కాంస్య పతకం,

9) రెజ్లింగ్ (ఫ్రీ స్టైల్) విభాగంలో ఏ ఆర్ హెచ్ సి అమిత్ కుమార్ సింగ్ కాంస్య పతకం

10) బాక్సింగ్ విభాగంలో పిసి వినోద్ కాంస్య పతకం

11) జూడో విభాగంలో ఏ ఆర్ హెచ్ సి అమిత్ కుమార్ సింగ్ కాంస్య పతకం

12) జూడో విభాగంలో నాగరాజు కాంస్య పతకం లను గెలుచుకొని, రాష్ట్ర పోలీసు పతకాల జాబితాలో కాళేశ్వరం జోన్ ని మూడో స్థానంలో నిలిపి చరిత్ర సృష్టించారు.పతకాలను గెలిచిన 12 మంది పోలీస్ క్రీడాకారులకు ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ అభినందనలు తెలిపారు.

# శాసనమండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## రాష్ట్ర ముఖ్యఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

## ఫిబ్రవరి3 నుండి 10వరకు నామినేషన్ల స్వీకరణ

## ఎమ్మెల్సి ఎన్నికలపై జిల్లా కలెక్టర్‌తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఈఓ

**మహబూబాబాద్, ఫిబ్రవరి1 ప్రభాతవార్త:**

శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి గ్రాడ్యూయేట్, టీచర్స్ ఎమ్మెల్సి స్థానాల ఎన్నికలపై ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్,లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్బంగా రాష్ట్రముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతు ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, పట్టభద్రుల, టీచర్స్ శాసనమండలి సభ్యుల స్థానానికి, ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియామావలిని కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24గం., 48గం.,72గం.లలో తీసుకోవాల్సిన చర్యలపై రిపోర్ట్ అందించాలన్నారు. ఫిబ్రవరి3 నుండి 10వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి11న స్క్రూట్నీ, ఫిబ్రవరి13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి27న పోలింగ్ జరుగుతుందని, మార్చి3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సి ఎన్నికల నిర్వహణకు సంబందించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్‌లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటర్ ధరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి7లోపు పరిష్కరించాలని సిఈఓ అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి27న ఉదయం 8గం.ల నుండి 4గం.ల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంకు ప్రిసైడింగ్ అధికారి, 3పోలింగ్ అధికారులు ఉండేవిధంగా సిబ్బందిని గుర్తించాలని, శాసనమండలి సభ్యుల ఎన్నికలకు సంబందించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించవచ్చన్నారు. ఎమ్మెల్సి ఎన్నికల నిర్వహణకుసంబందించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి, వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు:

### టేకులపల్లి సిఐ టి సురేష్

### అనుమతిలేని విత్తనాలు అమ్మిన కొందరిపై కేసు నమోదు

*టేకులపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:*



నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్ తెలిపారు. సందర్భంగా సిఐ మాట్లాడుతూ.... ఇటీవల టేకులపల్లి మండలంలోని చంద్రుతండా పంచాయతీ పరిధిలో 52 మంది రైతులు ఓ కంపెనీ సీడ్ మొక్కజొన్న విత్తనాలను వేశారని తెలిపారు. వీరికి కొందరు ఎకరానికి 60వేలు ఇస్తామని, రైతులను నమ్మపలికారు. రైతులు మొక్కజొన్న విత్తనాలు వేసి 15 రోజుల వరకు మొలకెత్తుకపోవడంతో రైతులు అమ్మిన వారినివ అడిగారని తెలిపారు. పంట మొత్తం దున్నేసి మరల వేయాలని అమ్మినవారు సూచించారన్నారు. దీంతో రైతులు మోసపోయమని తెలిసి చంద్రు తండా పంచాయతీ పరిధిలోని రైతుల ఫిర్యాదు మేరకు టేకులపల్లి మండలానికి చెందిన లక్కినేని సురేందర్, భూక్య రాజేష్ (రాజు) మరికొందరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. టేకులపల్లి మండలంలోని చంద్రు తండా పంచాయతీలో శనివారం మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ అవగాహన కల్పించారు. గుర్తింపు పొందిన విత్తనాలను మాత్రమే వేయాలని , నకిలీ విత్తనాలు వేసి రైతులు మోసపోకూడదని ఏవో తెలిపారు.

## సోలార్ విద్యుత్ పవర్ ప్లాంట్ కై స్థల పరిశీలన

*గుండాల, ప్రభాతవార్త:*



గుండాల మండలంలో సోలార్ విద్యుత్ పవర్ ప్లాంట్ కై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎం. విద్యాచందన స్థలాన్ని పరిశీలించారు. శనివారం గుండాల మండల పరిధిలోని మామకన్ను,గుండాల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు నిమిత్తం గుండాలలో పర్యటించారు. అనంతరం కాచనపల్లి,ముత్తాపురం లింగగూడెం, రోడ్లగడ్డ, గుండాల నర్సరీలను తనిఖీ చేశారు. పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి వేసవిలు తాగునీటి ఎద్దడి, ఎమ్మెల్సీ ప్రవర్తన నియమావళి పై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎంపీడీవో,, విద్యుత్ శాఖ అధికారులు, ఏపీఎం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

*జూలూరుపాడు, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:*

వెంగన్నపాలెం గ్రామానికి చెందిన ఏన్కూర్ మాజీ జడ్పిటిసి బాదావత్ బుజ్జి–బాలాజీల కుమారుని రిసెప్షన్ వేడుకల్లో వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ పాల్గొన్నారు. నూతన వధూవరులు నరేష్–దివ్యలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్ మాలోత్ విగ్నేష్ కోదు మూరి కోటేశ్వరరావు రాంబాబు వేల్పుల నరసింహారావు చౌడం నరసింహారావు రామిశెట్టి నాగేశ్వరరావు అల్లాడి నరసింహారావు తదితరులు ఉన్నారు.



## జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్‌సెల్ చైర్మన్‌గా సీనియర్ న్యాయవాది వెల్లంకి

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:*



టిపిసిసి లీగల్ సెల్ స్టేట్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ సమక్షంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సెల్ చైర్మన్‌గా సీనియర్ న్యాయవాది వెల్లంకి వెంకటేశ్వరరావుని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ని బలోపేతం చేయాలని పిపీలు,జిపీలు,ఏజీపీలు, కాంగ్రెస్ పార్టీ కొరకు కష్టపడి పని చేసిన వారికి పారదర్శకతో వచ్చే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. అలాగే అన్ని బార్లలో నెలకొన్న న్యాయవాదుల సమస్యలను తీర్చడానికి లీగల్ సెల్ కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా పొన్నం అశోక్ గౌడ్ గారిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ మరియు కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వారు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కొత్తగూడెం నియోజకవర్గం టిపిసిసి సభ్యులు జేబీ శౌరి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, లీగల్ సెల్ రాష్ట్ర బాధ్యులు ఆకుల సత్యనారాయణమూర్తి, మూమిన్, సీనియర్ న్యాయవాదులు వివి సుధాకర్ రావు, విజయ్ కుమార్, పోసాని రాధాకృష్ణ, మారపాక రమేష్ కుమార్,గడిపల్లి మహేష్, అరకల కరుణాకర్, సాకా రామకృష్ణ, వేల్పుల సుధాకర్, యాస యుగంధర్, నరసింహ చారి, నాగేశ్వరరావు, వడ్లకొండ హరిప్రసాద్, అంకుష్ పాషా, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి విద్యార్థులకు మోటివేషన్ ప్రోగ్రాం

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:*



స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి పాఠశాల విద్యార్థులకు రాబోయే పబ్లిక్ పరీక్షలపై అవగాహన, సంసిద్ధత కార్యక్రమాన్ని కమ్మసత్రం వేదికగా నిర్వహించారు. మోటివేటర్‌గా ప్రఖ్యాత వ్యక్తిత్వ వికాస నిపుణులు, మూడు సార్లు గిన్నిస్‌బుక్ రికార్డు విజేత డాక్టర్ వంగీపురం శ్రీనాథ చారి పాల్గొని పిల్లలకు జీవితంలో సాధించాల్సిన విజయాలను ఎలా సాధించాలో మెళకువలను తెలుపుతూ వివిద రకాల వారి జీవిత చరిత్రలను ఉదహరిస్తూ తెలిపారు. అదే విధంగా విజయం అనేది కష్టం, శ్రమ, ఓర్పు,నేర్పు, అవకాశం అందిపుచ్చుకోవడం అనే చర్చల ద్వారా, విషయ అవగాహన పెంచుకోవడం మూలంగా వస్తుందని అన్నారు. సందర్భంగా 2023–24లో పది జీపీఏలు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేతలు గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేవ్వరరావు, గొల్లపూడి వీరేంద్ర చౌదరి, పాఠశాల సీఏసీ నటరాజ్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, నేతాజీ, మంజుల పాల్గొన్నారు.

## దేశ ప్రజలను అవమానించడమే: మాలోత్ గాంధీ నాయక్

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:*



రాష్ట్రపతిపై సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలపై బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత, ఆదివాసీ, ఓబీసీ, పేదలు పురోగతి సాధిస్తుంటే అవమానించడం రాజ కుటుంబానికి(గాంధీ కుటుంబాన్ని ఉద్దేశించి) అలవాటు. ఆదివాసీ బిడ్డ ప్రసంగాన్ని విసుగు పుట్టించిందని ఆ కుటుంబసభ్యుడొకరు అన్నారు. మరొకరు ఇంకో అడుగు ముందుకేసి పూర్ థింగ్ అని వ్యాఖ్యానించారు. ఇది దేశంలోని 10 కోట్ల మంది ఆదివాసీ అక్కచెల్లెళ్లతో పాటు ప్రతి పౌరుడికీ అవమానం అని గాంధీ నాయక్ పేర్కొన్నారు. ‘సోనియా గాంధీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం పూర్తిగా కాంగ్రెస్ పార్టీ పెత్తందారీ, పేదల వ్యతిరేక, ఆదివాసీ వ్యతిరేక స్వభావాన్ని చాటుతున్నది. రాష్ట్రపతికి, దేశంలోని ఆదివాసీలకు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా క్షమాపణ చెప్పాల్సి అని బీజేపీ మండల అధ్యక్షుడు గాంధీ నాయక్ పేర్కొన్నారు. ఆదివాసీ మహిళ దేశ ప్రథమ పౌరురాలు కావడాన్ని జమిందారీ ఆలోచనావిధానం కలిగిన కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతున్నదని ఆరోపించారు.

## కార్పోరేట్ వర్గాలను సంతృప్తి పరిచే బడ్జెట్

*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:*



కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ఎనిమిదో సారి ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్ పేద ప్రజలకు నిరాశ కలిగించి సంపన్నులకు సంతోషాన్ని ఇచ్చిందని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు ఆరోపించారు. బడ్జెట్‌లో చూడాల్సింది గంబీరమైన ప్రకటనలు కాదు భారీ అంకెలు అంతకంటే కాదు 76 సంవత్సరాల తర్వాత కూడా ఆర్థిక అభివృద్ధి రేటు ఎంత పెరిగిందో ప్రమాణికంగా చూడాలని అన్నారు. యూపీఏ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏడు శాతం పైన వృద్ధిచేటు ఉంది. పది సంవత్సరాల బీజేపీ పాలనలో పెరిదిగా తగ్గిందా చూడాలి. ప్రభుత్వము భీమా రంగంలోకి 100శాతం ఎఫ్ డి ఐ విదేశీ పెట్టుబడును ఆహ్వానిస్తున్నట్లు చెప్పటం భీమారంగాన్ని దివాళి తీయించడం 4.8 ద్రవ్య లోటుకనిపిస్తుంది రాబోయే రోజుల్లో పేద ప్రజల మీద పన్నుల భారం పడబోతుంది ఈ బడ్జెట్లో తెలంగాణకి పెద్దగా ఒరిగిందేమీ లేదు స్కిల్ డెవలప్మెంట్ కోసం చేసిన ప్రతిపాదనలు నిధులు కేటాయింపు ఏ మూలకు సరిపోవు వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ కూలీలకు చేతి వృత్తులు చేసుకునే వారికిపేద వర్గాలకు పెద్దగా వరగపెట్టిందేమీ లేదు వైద్య రంగానికి,విద్యారంగానికి, వ్యవసాయ రంగానికి మొత్తం చూసినప్పుడు చాలా తక్కువగా కేటాయింపులు ఉన్నాయి పంటలకు గిట్టుబాటు ధర చట్టం గురించి కనీసం దాని గురించి మాటే లేదు ఇది రాబోయే రోజుల్లో ఏ రాష్ట్రాల్లో ఎన్నికలు జరగబోతున్నాయో ఆ రాష్ట్రాలకు రాజకీయ ప్రయోజనాలు ఆశించి నిధులు కేటాయించింది.

## అరుణోదయ సాంస్కృతి సమాఖ్య విలీన సభను జయప్రదం చేయండి

*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:*



ఫిబ్రవరి 5న సూర్యాపేటలో జరిగే అరుణోదయ సాంస్కృతిక సామాఖ్య రాష్ట్ర విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ పాల్వంచలో కరపత్రాలతో ప్రచారం నిర్వహించడం జరిగింది. అనంతరం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు మంకెన వెంకటేశ్వర్లు, అరుణోదయ జిల్లా నాయకులు శేఖర్ మాట్లాడుతూ... చిన్న చిన్న కారణాలతో నాడు విడిపోయిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఫిబ్రవరి 5న సూర్యాపేటలో విలీనం కాబోతుందని దీనికి కవులు, కళాకారులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వై. శ్రీనివాస్, కె.నర్సింహారావు, ఆర్.రాజేష్, కె.మల్లేష్, బి వెంకటేశ్వర్లు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:*



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మరోసారి తెలంగాణకు మొండి చేయి చూపించారని బిఆర్ ఎస్ పార్టీ జిల్లా యువనేత మూడ్ జయరామ్ నాయక్ అన్నారు. ఎన్నో ఏళ్ల కలగా మిగిలిన బయ్యారం ఉక్కు కర్మాగారం ఊసే లేకపోవడం నిజంగా శోచనీయం. బయ్యారం ఉక్కు కర్మాగారం ఫ్యాక్టరీ నిర్మిస్తే ప్రత్యక్షంగా పరోక్షంగా ఎంతో మంది యువకులకు జీవనోపాధి కలిగేది. కానీ ఈ బడ్జెట్ లో కూడా ఉక్కు కర్మాగారం ఊసు లేకపోవడం యువతను విస్మరించినట్లే ఉద్యోగ కల్పన నీరుగార్చినట్లే బడ్జెట్‌లో గిరిజనుల అభివృద్ధికి బడ్జెట్ కేటాయించకపోవడం గిరిజనుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ ఏ పాటిదో గిరిజన సమాజం గమనిస్తూనే ఉంది బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రముపై కేంద్రం సవితి తల్లి ప్రేమ చూపించడం చూస్తుంటే తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే ఉందా అనే అనుమానం కలుగుతుంది. భవిష్యత్తులో బిజెపి పార్టీని బొంద పెట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి.




# కేంద్రం ప్రభుత్వం కార్మికులకు అనుకూల బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలి

**-సిఐటియు ఆధ్వర్యంలో నిరసన**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ కార్మికులు, రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా ఆయా వర్గాలకు కేటాయింపులు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి డిమాండ్ చేశారు. శనివారం పార్లమెంటులో కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ కార్మికులకు, రైతులకు, కార్మికులకు అనుకూలమైన ప్రతిపాదనలు చేయాలని కోరుతూ భద్రాచలం పట్టణం అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ కార్మిక



చట్టాలను రద్దుచేసి కేంద్రం తీసుకువచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మిక సంక్షేమానికి ప్రత్యేక నిధి కేటాయించాలని, ఉపాధి హామీ పథకానికి కేటాయింపులు పెంచాలని, రైతాంగానికి కనీసం మద్దతు ధర కల్పించే విధంగా చట్టం తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడుతూ సామాన్య ప్రజల జీవితాలను గాలి వదిలేస్తున్న కేంద్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో చావు దెబ్బ తగిలిందని ఈసారైనా ప్రజల ఆగ్రహాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజా అనుకూలమైన బడ్జెట్ను ప్రవేశపెట్టాలని అన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక కర్షక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా నేరు ఈ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు అజయ్ కుమార్, రాము మరియు కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ సూచనలతో బాలమేళా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలతో దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో బాలమేళా 2025 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నర్సాపురం ఉన్నత పాఠశాల హెచ్.ఎం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు బాలమేళా వర్క్‌షాపును పాఠశాలలో శనివారం నిర్వహించి బాలమేళా కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను పలువురు పాఠశాల ప్రధానోపాధ్యాయులతో చర్చించారు. వర్క్‌షాపులో టీంలీచర్‌గా కారంపూడి దశంబాబు ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్‌గా చిగురుమళ్ళ శ్రీనివాస్, ఎన్.ఆశాలత, ఎం.కిషన్, బీ.శ్రీనివాసులు వ్యవహరిస్తారు. ఫిబ్రవరి 4వ తేదీన కాంప్లెక్స్ పరిధిలోని 24 పాఠశాలలను సందర్శించి జిల్లా విద్యాశాఖ నియమ నిబంధనల ప్రకారం ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేసి కాంప్లెక్స్ పాఠశాల ఉత్తమ పాఠశాలను అవార్డు ప్రధానం చేయబడుతుందని ఆయన తెలిపారు. ఉత్తమ పాఠశాలల ఎంపికకు సూచించిన నియమ నిబంధనలపై వర్క్‌షాపులో చర్చించారు. ఈ బాలమేళాకు పర్యవేక్షణ అధికారిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్‌గా దుర్గారావు మరియు సీనియర్ ఉపాధ్యాయుడు వ్యవహరిస్తున్నట్లు బెక్కంటి శ్రీనివాసరావు తెలిపారు.

## ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి


చర్ల, ప్రభాతవార్త ::




కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలుకై ప్రజా సమస్యల పరిష్కారం కై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ చర్లలో ప్రచారం నిర్వహించడం జరిగింది. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్న ఇంతవరకు ఒక సమస్యను కూడా పరిష్కారం చేయలేదని వారన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆ ప్రభుత్వాన్ని గద్దె దింపి 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెనెక్కిస్తే గద్దెనెక్కినాక ప్రజా సమస్యల్ని పట్టించుకోవడంలేదని వారి సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కై ఆరు గ్యారెంటీల అమలుకై ప్రజలంతా ఐక్యంగా చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీమా, సమ్మక్క, నందు తదితరులు పాల్గొన్నారు.

## 17 మంది మావోయిస్టుల లొంగుబాటు


చర్ల, ప్రభాతవార్త :



చర్ల సరిహద్దు ప్రాంతామైన ఛత్తీస్ గఢ్ లో వివిధ ప్రాంతాల్లో శుక్రవారం పోలీసుల ఎదుట 17మంది మావోయిస్టులు లొంగిపోయారు. కాంకేర్లో ఉత్తరబస్తర్‌లో కార్యకలాపాలు నిర్వహించే ఏడుగురు మావోయిస్టులు డీఐజీ ఎదుట లొంగిపోయారు.వీరిలో డీవీసీఎం మమతతో పాటు ఒక్కొక్కరి చొప్పున ముగ్గురికి రూ.8 లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు.మిగిలిన వారికి మొత్తంగా రూ.32 లక్షల రివార్డు ఉందన్నారు.బీజాపూర్ జిల్లాలో పది మంది మావోయిస్టులు లొంగిపోయారు.

## హత్య కేసు నమోదు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని గోవిందాపురం గ్రామానికి చెందిన తాటి జయ (32) అనే వివాహిత మృతిపై మృతురాలు భర్త తాటి నర్సింహారావుపై దుమ్ముగూడెం పోలీసులు శనివారం హత్య కేసు నమోదు చేశారు. మృతురాలు తల్లి కుంజా కన్నమ్మ దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి .. తన కూతురు జయను 14 సంవత్సరాల క్రితం గోవిందాపురం గ్రామానికి చెందిన తాటి నర్సింహారావుకు వివాహం చేశామని, గత కొంత కాలంగా వారి ఇరువురి మధ్య గొడవలు జరుగుతున్నాయని, ఈ క్రమంలో శుక్రవారం రాత్రి తాటి నర్సింహారావు తన కూతురు జయపై కత్తితో దాడి చేయగా ఆమె తీవ్ర స్రావం అయ్యి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందిందని ఫిర్యాదులో పేర్కొంది. దీంతో దుమ్ముగూడెం సీఐ బీ.అశోక్ తాటి నర్సింహారావుపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలను చట్ట ప్రకారం నిర్వహించాలి

భద్రాచలం, ప్రభాతవార్త :



అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలను చట్ట ప్రకారం నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం.హెచ్.ఎన్ డా.ఆర్.పి.చైతన్య, డిప్యూటీ డెమో ఎం.డి. ఫైజ్ మొహియుద్దీన్ సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.ఎల్.భాస్కర్ నాయక్ ఆదేశాల మేరకు శనివారం వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం.హెచ్.ఎన్ డా.ఆర్.పి.చైతన్య, డిప్యూటీ డెమో ఎం.డి. ఫైజ్ మొహియుద్దీన్ భద్రాచలంలోని అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్స్ ను తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్స్ ను నిర్వహించే వారు ఎఫ్ ఫార్మ్ లో రికార్డులను నమోదు చేయాలని, నమోదు చేసిన ఎఫ్ ఫార్మ్ ను సకాలంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయానికి పంపాలని, గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే పిసి.పిఎన్.డిటి యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై రావులపల్లి విమర్శ

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకి గుండు సున్నా మిగిలిందని రెండు జాతీయ పార్టీలు తెలంగాణలో 16 పార్లమెంటు స్థానాలు గెలిచి తెలంగాణ ప్రయోజనాలు కాపాడడం లో విఫలమయ్యాని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో విమర్శించారు. ప్రజలు నమ్మి జాతీయ పార్టీలకు పార్లమెంటులో పట్టం కడితే కనీసం పార్లమెంట్లో తెలంగాణ ప్రయోజనాల పట్ల మాట్లాడటం కూడా కరువైందని పూర్తిగా తెలంగాణ ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని మండిపడ్డారు.

## రైల్వే ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకోండి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం వారి ఆధ్వర్యంలో గల భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ విడుదల చేసిన నోటిఫికేషన్ గ్రూప్ (32,000) పోస్టులకు ఈనెల 22వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతకు ఆన్లైన్ అప్లికేషన్స్ ప్రాసెసింగ్ ఫీజు కేవలం రూ.250/మాత్రమే చెల్లించాలని, విద్యార్హతలు పదవ తరగతి/ఐటిఐ మరియు పోస్టుల వివరాలు, వేతనం, వయోపరిమితి వివరాలను రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు వెబ్సైట్ నందు సంప్రదించాలని, మిగతా వివరాలకు 7729961197 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని ఆయన సూచించారు.

## క్షయ వ్యాధి రహిత భద్రాద్రికు కృషి చేయాలి

**-జిల్లా ప్రధాన వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్**

భద్రాచలం, ప్రభాతవార్త :



భారతదేశంలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో నిర్వహిస్తున్న 100 రోజుల ముమ్మర కృషి కార్యక్రమం "నిక్షయ్ షివిర్" గత సంవత్సరం డిశంబర్ 7వ తేదీ నుంచి మార్చి 3,2024 వరకు నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్, క్షయ వ్యాధి నివారణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బాలాజీ భద్రాచలం అదనకు క్షయ వ్యాధి నివారణ కేంద్రంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో జరుగుతున్నటువంటి నిక్షయ శివిర్ ల్యాబ్ రిపోర్ట్స్ రికార్డులు తనిఖీ చేసి ( 100 రోజులు టిబి పై శిబిరాలు) క్షయ వ్యాధి నివారణ పనితీరుపై పరిశీలించి పలు సూచనలు చేశారు. క్షయ వ్యాధి రహిత భద్రాద్రికు కృషి చేయాలని సూచించారు. పలువురు వైద్యాధికారులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

వరంగల్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నేడు జరగబోయే బీసీ గర్జన సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం పట్టణంలోని అభయాంజనేయ స్వామి వారి పార్క్ వద్ద బీసీ ఐక్యవేదిక నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. రాష్ట్ర నాయకులు టీ.చిరంజీవిలు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఆర్. కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొనస న్నారని తెలియజేశారు. కావున భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని బీసీలంద రూ అధిక సంఖ్యలో సమావేశానికి హాజరై జయప్రదం చేయాలని కోరారు.



# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి
- రేపటి నుంచి 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- ఎమ్మెల్సీ ఎన్నికలపై వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ





*కొత్తగూడెం, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:*

శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యు యేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఐడిఓసి కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24గంటలు, 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యలపై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొల గించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని, ఫిబ్రవరి 3నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూటినీ, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహారణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంకు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించవచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ... జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 23 పోలింగ్ కేంద్రాల పరిధిలో 1949 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. దీనిలో పురుషులు 1038, మహిళలు 911 మంది ఉన్నారని తెలిపారు. ఎన్నికల కమిషన్ తుది జాబితా అనంతరం ఉపాధ్యాయ ఓటర్ నమోదు దరఖాస్తులు 108 ఉన్నాయని, అందులో 47 ఆమోదించబడినవని, 27 దరఖాస్తులు తిరస్కరించబడిందని తెలిపారు. అధికారుల వద్ద 34 ఉపాధ్యాయుల ఓటర్ నమోదు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని పరిశీలించి సకాలంలో పంపించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, సి పి ఓ సంజీవరావు, ఎన్నికల సూపరింటెంట్ ధార ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లాలో ఆపరేషన్ స్మైల్-IIవ విడుతలో 40 మంది బాలకార్మికులకు విముక్తి

- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు




**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్-11వ విడుతలో జిల్లా వ్యాప్తంగా 40 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారంఒక ప్రకటనను విడుదల చేశారు. ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఇందులో భాగంగా జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్-11వ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. ఇందులో 40 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు. ఇందులో 33 మంది మగ పిల్లలు, ఏడుగురు బాలికలు ఉన్నారని తెలిపారు. ఈ 40 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 27 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. ఆపరేషన్ స్మైల్-11 లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

## మహా కుంభమేళాలో మరణించిన వారికి నయం ఖురేషి సంతాపం

*కొత్తగూడెం, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:*



ఇటీవల ఉత్తర ప్రదేశ్‌లోని ప్రైగరాజ్ లో జరిగిన మహా కుంభమేళాలో తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన 58 మంది భక్తులకు రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కోట్లాది భక్తులు దర్శించుకునే సమయంలో సరైన ఏర్పాట్లు చేయడంలో ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనదని, పోలీస్ బందోబస్తూలో అంతరాయమే కారణమని నయీమ్ ఖురేషి ఆవేదన వ్యక్తం చేస్తూ మృతి చెందినవారిలో మన తెలుగు వారు కూడా ఉన్నారని తన దృష్టికి వచ్చిందని చెప్పుతూ మరణించిన భక్తుల ఆత్మకు శాంతి కలగాలని అల్లాను వేడుకుంటూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సరైన జాగ్రత్తలు తీసుకొని భక్తులకు అంతరాయం కలగకుంట చూసుకుంటే బాగుంటుందని నయీమ్‌ఖురేషీ తన ఆవేదన వ్యక్తం చేశారు.

## సెంట్రల్ కౌన్సెల్ మెంబెర్స్‌ను ఏరియా జీఎంకు పరిచయం చేసిన రజాక్

*రుద్రంపూర్, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:*



ఐ ఎన్ టీ యు సి అల్ ఇండియా ప్రెసిడెంట్ సంజీవరెడ్డి సారథ్యంలో ఐఎన్‌టీయుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో మేరకు ఇటీవల కొత్తగూడెం ఏరియా నుండి కొత్తగా సెంట్రల్ కౌన్సిల్ లో కొంతమందికి స్థానం కల్పించడం జరిగినది. వారిని ఈ రోజు కొత్తగూడెం ఏరియా జీఎం షాలేంరాజు కు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ సమక్షంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ పరిచయం చేయడం జరిగినది. అదేవిదంగా కొత్తగా జీఎం స్ట్రక్చర్, బ్రాంచ్ కమిటీ మెంబెర్‌లు ఎన్నిక కాబడిన ఐ ఎన్ టీ యు సి నాయకులను కూడా ఈ సందర్బంగా జీఎం కు పరిచయం చేయడం జరిగినది. ఈ సందర్బంగా జీఎం మాట్లాడుతూ... సేఫ్టీ తో కూడిన ప్రొడక్షన్ రావడానికి ఐ ఎన్ టీ యు సి యూనియన్ సహాయ సహకారాలు అందించాలని కోరినారు. ఐ ఎన్ టీ యు సి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ. రజాక్, జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వర్ రావు, బావి నాగేశ్వరరావు, జిదుల రాజేశ్వరరావుసెంట్రల్ కమిటీ మెంబెర్‌లు సకినాల సమ్మయ్య, పోశం శ్రీనివాస్, మల్లారపు కొమరయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సేల్ చైర్మన్ గా సీనియర్ న్యాయవాది వెల్లంకి

*కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:*

టిపిసిసి లీగల్ సెల్ స్టేట్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సెల్ చైర్మన్‌గా సీనియర్ న్యాయవాది వెల్లంకి వెంకటేష్‌రావుని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్‌ని బలోపేతం చేయాలని పిపీలు, జిపీలు, ఏజీపీలు, కాంగ్రెస్ పార్టీ కొరకు కష్టపడి పని చేసిన వారికి పారదర్శకతో వచ్చే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు, అలాగే అన్ని బార్లలో నెలకొన్న న్యాయవాదుల సమస్యలను తీర్చడానికి లీగల్ సెల్ కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ సందర్భంగా పొన్నం అశోక్ గౌడ్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కొత్తగూడెం నియోజకవర్గం టిపిసిసి సభ్యులు జేబీ శౌరి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, లీగల్ సెల్ రాష్ట్ర బాధ్యులు ఆకుల సత్యనారాయణమూర్తి, మూమిన్, సీనియర్ న్యాయవాదులు వివి సుధాకర్ రావు, విజయ్ కుమార్, పోసాని రాధాకృష్ణ, మారపాక రమేష్ కుమార్, గడిపల్లి మహేష్, అరకల కరుణాకర్, సాకా రామకృష్ణ, వేల్పుల సుధాకర్, యాస యుగంధర్, నరసింహా చారి, నాగేశ్వరరావు, వడ్లకొండ హరిప్రసాద్, అంకుష్ పాషా, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఏరియా కమిటీ మెంబర్, దళ సభ్యురాలి లొంగుబాటు

– వివరాలు వెల్లడించిన ఎస్పీ రోహిత్‌రాజు




**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:** నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఒక ఏరియా కమిటీ సభ్యుడు, దళ సభ్యురాలు పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు ఎస్పీ రోహిత్‌రాజు తెలిపారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాకు చెందిన మడివి ఉంగ అలియాస్ నగేష్, మడకం సుక్కి అలియాస్ రోషిణీలు లొంగిపోయిన వారిలో ఉన్నారు. మడివి ఉంగ పీఆర్‌సీ పాలగూడెం, బాలల సంఘంలో చేరి 2018 వరకు పనిచేశాడు. 2018లో పువర్తి ఎల్‌వోఎస్ పార్టీ మెంబర్‌గా చేరి 2019 వరకు పనిచేశాడు. 2019లో ఏవోబీ ఎస్‌జెడ్సీ ఏరియాకు బదిలీ అయి 2023 వరకు అక్కడ పనిచేశాడు. 2024 జనవరిలో ఏసీఎంగా పదోన్నతి పొంది పామేడు ఏరియా కమిటీలో పనిచేస్తున్నాడు. అగ్ర నాయకుల ఆదేశాల మేరకు ఇతను పలు విధ్వంసకర ఘటనల్లో పాల్గొనడం జరిగింది. ఇతనిపై రూ.4 లక్షల రివార్డు ఉంది. మడకం సుక్కి 2018లో పువర్తి ఆర్‌పీసీ బాలల సంఘంలో చేరి 2021 వరకు పనిచేసింది. జూన్ 2021 పువర్తి ఎల్‌వోఎస్‌లో చేరి పార్టీ మెంబర్‌గా, జూన్ 2021 వరకు పనిచేసి ఏవోబీ కట్ ఆఫ్ ఏరియా కమిటీలో పనిచేస్తుంది. ఈమె మావోయిస్టుపార్టీ అగ్ర నాయకుల ఆదేశాల మేరకు పలు విధ్వంసకర ఘటనల్లో పాల్గొనడం జరిగింది. గత కొంత కాలంగా నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ ఆదివాసీ ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా కమిటీలను ఏర్పాటు చేసి బలవంతపు వసూళ్లే లక్ష్యంగా పనిచేస్తూ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు గిరిజనులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారనే విషయాన్ని తెలుసుకున్న వీరు స్వచ్ఛందంగా లొంగిపోయినట్లు చెప్పారు.

## జిల్లాలో విమానాశ్రయం, మైనింగ్ యూనివర్సిటీకి నిధులేవి

వ్యవసాయ, ఉపాధి రంగాలకు కోత విధించి బడ్జెట్‌లో తీరని అన్యాయం

– సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా



**కొత్తగూడెం, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రతిపాదనలో ఉన్న విమానాశ్రయం నిర్మాణంకోసం అదేవిధంగా మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటుకు కోసం కేంద్ర బడ్జెట్లో కేటాయింపులు జరపకపోవడం జిల్లా ప్రజలను నిరాశకు గురిచేసిందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025-26 కేంద్ర బడ్జెట్ సాబీర్ పాషా స్పందిస్తూ వ్యవసాయ, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాలను పూర్తిగా బడ్జెట్లో పూర్తిగా విస్మరించి రైతులను, నిరుద్యోగులను నిరాశకు గురి చేశారన్నారు. గత ఏడాదికంటే మౌలిక సదు పాయాల అభివృద్ధికి కోసం కేటాయించే నిధుల్లో కోతలు విధించడ మేంటని ప్రశ్నించారు. మధ్యతరగతి వర్గాల ఆర్థిక భారాన్ని తగ్గించే విధంగా ఆదాయపన్ను విషయంలో ప్రత్యేకమైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నామని గొప్పలు చెప్పుకున్న కేంద్రం అందుకు నిధులు కేటాయించలేదని, విభజన హామీల ఊసెత్తలేదని, హైదరాబాద్ రీజనల్ రింగు రోడ్డు, మూసి నది ప్రక్షాళన, మెట్రో రైల్ విస్తరణ వంటి వాటికి కేంద్రం నిధులు కేటాయించకుండా తెలంగాణా రాష్ట్రానికి అన్యాయం చేశారని, నిర్మలమ్మది సంపన్నుల బడ్జెట్, ధనికులు, కార్పొరేట్ వర్గాలకు కొమ్ముకాసే బడ్జెట్ మాత్రమేనని సాబీర్ పాషా విమర్శించారు.

## బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి



**కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:** బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. శనివారం పోస్ట్మెట్రిక్ బాలికల ఎస్టి హాస్టల్లో నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్య అతిథిగ పాల్గొని ప్రసంగించారు. బాలికల ప్రాథమిక హక్కులైన పౌష్టికాహారం, విద్య లాంటివి సరిగా అందేలా చూడాలని తెలిపారు. లింగ సమానత్వాన్ని ప్రోత్స హించడం ద్వారా బాలికలు అన్ని రంగాల్లో ఉన్నతంగ రాణిస్తారని అన్నారు. కాలం చాలా విలువైనదని విద్యార్థినులు పట్టుదల, సమయ స్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మానసిక బలంను సాధించడం వల్ల ప్రతికూల పరిస్థితులను సైతం అధిగమించే ఆత్మస్థైర్యము మనలో ఉంటుందన్నారు. దైనందిన జీవితంలో విద్యార్థులు ప్రతిరోజు ఒక గంట సేపు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని తద్వారా శారీరకంగా మరియు మానసికంగ ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. జీవితానికి తొలిమెట్టు మానసిక ఆరోగ్యమని ఇది బాగుంటేనే మనలో ఆత్మవిశ్వాసం వెన్నంటే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మెండు రాజమల్లు, అసలు వెల్ఫేర్ ఆఫీసర్ తార తదితరులు పాల్గొన్నారు.

## సబ్బతి మంగాయమ్మకు ఘనంగా నివాళులు

– కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యేలు

**జూలూరుపాడు, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:** వెంకన్నపాలెం గ్రామానికి చెందిన ఏసిపి సబ్బతి విష్ణుమూర్తి, సీనియర్ జర్నలిస్ట్ సబ్బతి శివమూర్తిల మాతృమూర్తి సబ్బతి మంగాయమ్మ శుక్రవారం రాత్రి హైదరాబాదులో మృతి చెందారు, ఆమె భౌతిక కాయాన్ని స్వగ్రామమైన వెంగన్నపాలెం కు తీసుకువచ్చారు. సమాచారం తెలుసుకున్న పలువురు ఎమ్మెల్యేలు పోలీసు ఉన్నతాధికారులు పాత్రికేయ మిత్రులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పోలీస్ ఉన్నత అధికారులు రవీందర్ రెడ్డి, రెహమాన్, సురేష్, రిటైర్డ్ ఏ ఎస్పీ దామెర నర్సయ్య సమతా సైనిక్ దళ్ సౌత్ ఇండియా ప్రెసిడెంట్ దిగంబర్ కాం బ్లే, సింగరేణి జిఎం శ్రీకాంత్ పారిశ్రామికవేత్త డాక్టర్ వెంకట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ గోపీనాథ్ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చిన్నయ్య బూర్గుల వెంకట్ పాత్రికేయ మిత్రులు దుద్దుకూరి రామారావు యి మంది ఉదయ్ కుమార్, లక్ష్మణ్, సుధాకర్ లు మంగాయమ్మ భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాత్రికేయ మిత్రులు తదితరులు సంతాపం తెలిపారు.






పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## వసతి గృహాలను తనిఖీ నిర్వహించిన న్యాయమూర్తి జీ.భానుమతి

*కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 1 - (ప్రభాతవార్త):*



శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి వేపలగడ్డలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే, పడమటి నర్సాపురంలో ఉన్న పోస్ట్ మెట్రిక్ గిరిజన బాలికల కళాశాల వసతి గృహమును, ఆశ్రమ బాలికల పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. పిల్లలకి నాణ్యమైన ఆహారం అందుతుందా లేదా, పిల్లలకి సరైన మెనూ పెడుతున్నారా లేదా, వారికి కావలసిన సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా లేదా, పిల్లలకి వస్తున్న ఆహార పదార్థాలు సరైన నిల్వ చేస్తున్నారా లేదా, పాఠశాల ఆవరణం పరిశుభ్రంగా ఉందా లేదా అని పరిశీలించారు. ఈ తనిఖీలో న్యాయమూర్తితో పాటు న్యాయవాది ఎం. రాజమల్లు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి రహిత భద్రాద్రి దిశగా పనిచేయాలి

– డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్



**కొత్తగూడెం, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:** భారతదేశంలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో నిర్వహిస్తున్న 100 రోజుల ముమ్మర కృషి కార్యక్రమం "నిక్షయ్ షివిర్" ఈ నెల 7 నుంచి 17వ తేదీ వరకు జరగుందుని జిల్లా వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ అన్నారు. డాక్టర్ బాలాజీతో కలిసి క్షయ వ్యాధి నివారణ ప్రోగ్రాం ఆఫీసర్, భద్రాచలం అదనకు క్షయ వ్యాధి నివారణ కేంద్రంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో జరుగుతున్నటువంటి నిక్షయ శివిర్ ల్యాబ్ రిపోర్ట్స్ రికార్డ్స్ తనిఖీ చేసి 100 రోజులు టిబి పై శిబిరాలు, క్షయ వ్యాధి నివారణ పనితీరుపై సమీక్షించడం జరిగింది.

## జీతాలు చెల్లించాలంటూ ఎంపీడీవో కు వినతి పత్రం



**చంద్రుగొండ ప్రభాతవార్త** తమకు మూడు నెలలు నుండి జీతాలు రావడం లేదంటూ తమ దీర్ఘకాలిక ఉద్యోగ భద్రత సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎంపీడీవో బయ్యారపు అశోక్ కు వినతిపత్రం అందజేసి పెన్ డౌన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని తక్షణం పెండింగ్ జీతాలు విడుదల చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే దశలవారీగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్లు, ఈసీ, పాల్గొన్నారు.

# మళ్లీ రోడ్డెక్కిన చిరు వ్యాపారాలు

**విలువైన స్థలం కేటాయించినా నిరుపయోగం**

**ట్రాఫిక్ అంతరాయం గా మారుతున్న పట్టించుకోని యంత్రాంగం**

*మధిర ప్రభాతవార్త*

పట్టణ సుందరీకరణ ట్రాఫిక్ నియంత్రణ చర్యలో భాగంగా చేపట్టిన చర్యలు నామమతరంగా మారి బడ్డీ కొట్లు చిరు వ్యాపారుల దుకాణాలు మళ్లీ రోడ్లపైకి వచ్చాయి. పట్టణంలోని ప్రధాన వీధిలో ప్రభుత్వ కార్యాలయాలకు ఎదురుగా ఇరువైపులా గతంలో పలువురు వడ్డీ కోట్లు వేసి వాటిని అద్దెలకు ఇచ్చుకున్నారు. వీటిలో వేల రూపాయల అద్దెలను చెల్లిస్తూ చిరు వ్యాపారులు వ్యాపారాలు నిర్వహించుకునే వారు. కాగా గత ప్రభుత్వ కాలంలో రోడ్డు ఇరువైపులా ఆక్రమణలు చేసి వ్యాపారాలు నిర్వహించుకుంటున్న పలువురు చిరు వ్యాపారులకు స్థానికంగా ఉన్న ఎస్బిఐ బ్యాంకు వద్ద విలువైన స్థలాన్ని కేటాయించి అర్హులైన వారికి బడ్డీ కొట్లు పెట్టుకునే అవకాశాన్ని మున్సిపాలిటీ కల్పించింది. పట్టణ సుందరీకరణ చర్యలతో పాటు ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా పరిమించడంతోపాటు, ప్రభుత్వ కార్యాలయాలు కనిపించని పరిస్థితి, వాటికి వెళ్లేందుకు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొనడంతో అప్పటి జిల్లా కలెక్టర్ వి పి గౌతం ఆదేశాల మేరకు పట్టణంలో పచ్చదనం పరిశుభ్రత తో పాటు పార్కుల ఏర్పాటు కార్యక్రమాలను చేపట్టారు. బడ్డీ కొట్లలో వ్యాపారం నిర్వహించుకునే అర్హులైన పేదలను గుర్తించి ఎస్బిఐ వద్ద స్థలాన్ని కేటాయించి వారి కి వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. కాగా విలువైన ఈ స్థలంలో బడ్డీ కోట్లు మాత్రం పెట్టుకున్న కొంతమంది వాటిలో వ్యాపారం చేసుకోకపోవడంతో నిరుపయోగంగా మారింది. ఇదిలా ఉండగా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రోజుల వ్యవధిలోనే వివిధ ప్రాంతాలలో ఉన్న వారు తిరిగి రోడ్డుకు ఇరువైపులా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారి ఫ్లెక్సీలను పెట్టుకొని దుకాణాల ఏర్పాటు చేసుకోవడం దీనికి కొంతమంది రాజకీయ నాయకులు మద్దతు పలకడంతో తిరిగి పట్టణంలో ఆక్రమణలు, ట్రాఫిక్ సమస్యల పరిస్థితి మొదటికొచ్చింది. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలతో కొనసాగుతున్న పట్టణ అభివృద్ధి పై చేపడుతున్న చర్యలు నామమాత్రంగా మారాయి. సమస్యలపై చర్యలుతీసుకోవడానికి అధికారులకు రాజకీయ ఒత్తిడిలు ఎదురవుతుండడంతో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో ప్రధాన వ్యాపార కూడలిగా, ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న రహదారిపై ఆక్రమణలు నియంత్రించి అర్హులైన పేద చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ప్రదేశాన్ని కేటాయించి వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపాలిటీ దుకాణాలను నిర్మించాలి పట్టణంలో మూడు దశాబ్దాలకు పైగా మూడు దశాబ్దాలకు పైగా రోడ్డుపై వ్యాపారాలు చేసుకుంటున్న వారికి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో దుకాణాల నిర్మించి ఇవ్వాలని చిరు వ్యాపారస్తులు కోరుతున్నారు. ప్రధాన రహదారిపై ఇరువైపులా ఉన్న ప్రభుత్వ కార్యాలయాల కు అనుసంధానంగా దుకాణాల నిర్మాణాలు చేపట్టడం ద్వారా సమస్యలకు పరిష్కారంతోపాటు మున్సిపాలిటీకి ఆదాయ వనరుగా ఉంటుందని దీనిపై డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క దృష్టి సారించాలని వారు కోరుతున్నారు.






## ఘనంగా శ్రీవారికి సర్వాంగాభిషేకాలు

*ఎర్రుపాలెం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:*

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్దిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం తెల్లవారుజామున



స్వామివారికి సర్వాంగాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి పండ్లరసాలు, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఉదయం ఏడుగంటల నుంచి భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. జమలాపురం గ్రామంతోపాటు పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. పలువురు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. పద్మావతి, అలివేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి పల్లకి సేవగా మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ గిరిప్రదక్షణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు, ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, జూనియర్ అసిస్టెంట్ ఈ.కృష్ణప్రసాద్, ముఖ్య అర్చకులు మురళీమోహన్‌శర్మ, వేదపండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన వ్యవసాయ కూలీలను ప్రభుత్వమే ఆదుకోవాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పగిడిపల్లి, తాటి**

*బోనకల్: ప్రభాతవార్త,*




ట్రాక్టరు పల్టికొట్టి ప్రమాద గురైన వ్యవసాయ కూలీలను ప్రభుత్వమే ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పగిడిపల్లి యేసు, తాటి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ కు ప్రమాదానికి గురైన వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని బికెఎంయు ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ కూలీలు ట్రాక్టర్ లో వత్సవాయిలో మిర్చి కోత వెళ్లే సమయంలో శుక్రవారం ఉదయం సమయంలో పల్టీ కొట్టి ఒకరు మృతి చెందాయని, ఈ ప్రమాదంలో మరో 15 మందికి తీవ్ర గాయాలు అవ్వగా, 9 మందికి స్వల్ప గాయాలు విషయం విధితమేనని అన్నారు. కొలుకోవడానికి నెలలు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వారి ఆర్థికపరిస్థితి దుర్భరంగా మారిందని అన్నారు. ఈ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యవసాయకూలీల ముఠామేస్త్రీ యార్లగడ్డ వరమ్మకు రూ. 25లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, తీవ్రగాయాల బాధితులకు కొలుకునేంతవరకు జీవనభృతి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు భద్రత లేని కారణంగా ఏదో ఒక ప్రాంతంలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పుతున్నారని అన్నారు మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకంలో సిద్దిపేట జిల్లాలో ప్రమాదం జరిగి తల్లికూతుళ్ల మరణించారు ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు. వైరాలో వ్యవసాయ కూలీల ఆటో పల్టికొట్టి ప్రమాదం చోటుచేసుకుందని తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా వ్యవసాయ కార్మికులను సమగ్ర చట్టం లేని కారణంగా ప్రభుత్వాల దయ దాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వస్తుందని అన్నారు. వ్యవసాయ కార్మికుల చట్ట పరంగా వ్యవసాయ కూలీలకు రక్షణ కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం దీర్ఘకాళికంగా పోరాటం చేస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే వ్యవసాయ కార్మికుల కోసం సమగ్ర వ్యవసాయకార్మిక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సంఘం నాయకులు బొద్దుపల్లి వెంకటేశ్వర్లు, కొంగర భాస్కరరావు, గుంపుల జయరాజు, టిడిపి రైతు సంఘం నాయకులు గొల్లపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

వరమ్మ కుటుంబానికి పరామర్శ ట్రాక్టర్ పల్టికొట్టిన ప్రమాదంలో బోనకల్ కు చెందిన మృతురాలు యార్లగడ్డ వరమ్మ కుటుంబాన్ని బికెఎంయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పగిడిపల్లి యేసు, తాటి వెంకటేశ్వరరావులను శనివారం పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వరమ్మకు కుమారుడు యార్లగడ్డ శ్రీనివాసరావు మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రభ రిపోర్టర్ గా పనిచేస్తున్నారు. వరమ్మకు ఇద్దరు



## ఉపాధి హామీ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి

*మధిరరూరల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:*

మధిర మండలపరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉద్యోగులు, సిబ్బందికి గత మూడునెలలుగా ప్రభుత్వం జీతాలు చెల్లించడం లేదని, కుటుంబ పోషణ కూడా భారంగా ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి మూడునెలల జీతాలు వెంటనే విడుదల చేసేవిధంగా ప్రభుత్వానికి సిఫార్సులను పంపించాలని కోరుతూ ఖమ్మంజిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎంపీడీవో వెంకటేశ్వర్లుకు ఒక వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు శనివారం ఉద్యోగులు, సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి పెన్‌డౌన్ కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సూదిని జానకిరామిరెడ్డి, జేఈ బొల్లెద్దు విజయ్‌కుమార్, టెక్నీకల్ అసిస్టెంట్లు రేలచర్ల అనిల్‌కుమార్, బోడేపూడి వాణి, గుజ్జర్లపూడి శాంతయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు సుగ్గల గిరీష్, అదవరం సుజాత పాల్గొన్నారు.



## వరమ్మ కుటుంబాని .. పరామర్శించిన మండల అధికారులు

*బోనకల్, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం వ్యవసాయ కూలీ పనులకు వెళుతున్న ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో ఆంధ్రప్రభ దినపత్రిక మండల రిపోర్టర్ యార్లగడ్డ శ్రీనివాసరావు మాతృమూర్తి యార్లగడ్డ వరమ్మ అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల అధికారులు తాహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రూరావత్ రమాదేవి, మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య, ఆర్ ఐ 1 గుగులోతు లక్ష్మణ్ నాయక్ లు శనివారం మండల కేంద్రంలోని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా అదే ప్రమాదంలో శ్రీనివాసరావు తండ్రి యార్లగడ్డ సీతయ్య కు గాయాలవడంతో వారిని కూడా పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పరిమితికి మించి టాటా ఏసీ, ట్రాక్టర్ల పై కూలీలను తీసుకువెళుతున్న యజమానులపై నిఘా పెట్టే విధంగా పోలీసు అధికారులతో మాట్లాడతామని, మరల ఇటువంటి ఘోర ప్రమాదకర సంఘటనలు జరగకుండా అధికారులందరం జాగ్రత్తలు తీసుకుంటామని తెలియజేశారు.

# టిఎన్టియుసి విజయం కార్మికుల గెలుపు

**- మంచిని గుర్తించి మళ్లీ గెలిపించారు**

**-ఐటిసి పేపర్ బోర్డులో 8సార్లు జెండా ఎగరవేసిన టిఎన్టియుసి**

**-గత చరిత్ర పునరావృతం దిశగా అడుగులు వేస్తాం**

**-రానున్న రోజుల్లో మరిన్ని పర్మినెంట్ ఉద్యోగాలు సాధిస్తాం**

బూర్గంపహాడ్ /సారపాక ,ఫిబ్రవరి 1,(ప్రభాతవార్త):

సారపాక ఐటీసీలో ఉత్కంఠ భరితంగా జరిగిన ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో 60 ఓట్ల మెజారిటీతో టిఎన్టియుసి మిత్రపక్షాలు విజయం సాధించటంతో కార్మికులు గెలివారని టిఎన్టియుసి అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్ అన్నారు. సారపాకలోని టిఎన్టియుసి కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిసి కంపెనీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు సుమారు 8సార్లు టిఎన్టియుసి మిత్రపక్షాలు విజయం సాధించారని గుర్తు చేశారు. గత ఎన్నికల సమయంలో రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా టిఎన్టియుసి గెలిచిందని, అదేవిధంగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న తిరిగి టిఎన్టియుసికే కార్మికులు పట్టం కట్టారని గుర్తు చేశారు. టిఎన్టియుసి మిత్రపక్షాలు అన్ని వర్గాలకు అండగా ఉండే విధంగా మిత్రులని కలుపుకొని గత 13వ వేతనం ఒప్పందం నూరు శాతం



అమలు చేసామని, తాము చేసిన మంచిని గుర్తించి మళ్లీ గెలిపించారని అన్నారు. ప్రభుత్వాలు ముఖ్యం కాదని బయట ప్రభుత్వం ఏదున్న పరిశ్రమల్లో తమకు ఏ యూనియన్ అయితే న్యాయం చేస్తుందో ఆ యూనియన్ పక్కనే నిలబడతామని మరోసారి నిరూపించారని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు 24 గంటలు అందుబాటులో ఉండి ప్రతి కార్మికుని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తామని అన్నారు. ఉత్కంఠ భరితంగా నడిచిన ఎన్నికలలో కార్మికులు టిఎన్టియుసికి అండగా నిలబడి గత పది రోజులుగా చేసిన కృషి ఎప్పటికీ మరిచిపోలేనని అన్నారు. తన విజయంలో తోడ్పాటున అందించిన ప్రతి కార్మికుడికి రుణపడి ఉంటానని అన్నారు. టిఎన్టియుసికి వైయస్సార్ ట్రేడ్ యూనియన్ ఎప్పటికీ అండగా నిలబడుతూ దానితోపాటు, భద్రాద్రి ఎంప్లాయిస్ యూనియన్, ప్రజా నాడు ఎంప్లాయిస్ యూనియన్ అండగా నిలబడ్డారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు ..సమర్థవంతమైన నాయకున్ని ఎన్నుకోవడంలో కార్మికులు విజయం సాధించారని గుర్తు చేశారు. అంతకుముందు ఆ సంఘం రాష్ట్ర నాయకులు పోటు రంగారావు మాట్లాడుతూ ఐ టి సి అభివృద్ధి, కార్మికుల అభివృద్ధి రెండు రెండు కళ్ళుగా భావించి కార్మికులకు నిత్యం అండగా ఉండే టీఎన్టీయూసీకి పట్టంకట్టడం సంతోషంగా ఉందన్నారు. యువతరంలో టిఎన్టియుసి మిత్రపక్షాలు విజయదుందుభి మోగించడం కార్మికుల విజయానికి నాంది అన్నారు. ఎన్నికల ముందు ఆగినటువంటి పర్మినెంట్ ఉద్యోగాలు తిరిగి ఉద్యోగ అవకాశాలు ఇవ్వటానికి టిఎన్టియుసి మిత్రపక్షాలు కృషి చేస్తుందని అన్నారు. ఐ టి సి లో గెలిచిన టిఎన్టియుసి మిత్రపక్షాల యూనియన్ తో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీలో నూతన ఉత్తేజాన్ని నింపిందన్నారు. కుల మతాలకతీతంగా యువత టీఎన్టీయూసీ మిత్రపక్షాలకు మద్దతు ఇవ్వడం హర్షనీయమని అన్నారు . గెలిపించిన ప్రతి కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం టిఎన్టియూసీ చైర్మన్ గల్లా నాగభూషయ మాట్లాడుతూ టిఎన్టియుసి గతంలో 1988, 1992, 1996 సంవత్సరాలలో వరుసగా హ్యాట్రిక్ విజయం సొంతం చేస్తుందని అన్నారు .గత చరిత్ర పునరావృతం అయ్యేలా వరుసగా రెండో విజయం దక్కించుకొని రాబోయే 2029 లో కూడా టిఎన్టియుసి విజయం సాధిస్తుందని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రత్నాకర్, వైయస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకులు, టిఎన్టియుసి మిత్ర పక్షాల ప్రధాన కార్యదర్శి గాదె రామకోటిరెడ్డి, టిఎన్టియుసి మిత్రపక్షాల కార్యదర్శి జీవన్ రెడ్డి, కర్రీ రాజేంద్రప్రసాద్, భద్రాద్రి యూనియన్ ప్రెసిడెంట్ రెడ్డెం నరసింహారెడ్డి, బెల్లంకొండ భాస్కరరావు, చావ మహేశ్వరరావు, నాయకులు దుగ్గెంపూడి శేషురెడ్డి, నరసింహారావు, పెరుగు నాగేశ్వరరావు, పిడుగు కొండలరావు ,గల్లా సైదేశ్వర రావు, బండారు సత్యనారాయణ, గోనెల సర్వేశ్వరరావు, సూ రెడ్డి రాజశేఖర్ రెడ్డి , కుందూరు నరసింహారెడ్డి, దుప్పటి వెంగళరావు, తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టు రీసర్వే చేపట్టాలి

**-ఎత్తు పెంచడంతో భద్రాచలంకు ముంపు పెరిగే అవకాశం**

**-సీపీయం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి**

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త :



పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఎత్తు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం భద్రాచలం కు ముంపు ప్రమాదం పెరుగుతుందని సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. గతంలో 39.28 మీటర్లు ఎత్తులో నీటి నిల్వ ఉండే విధంగా ఉన్న ప్రాజెక్టు డిజైన్ ను ప్రస్తుతం 41.15 మీటర్ల ఎత్తున నీటి నిల్వ ఉండే విధంగా ఆమోదం తెలిపిందని, దానికి అనుగుణంగా పోలవరం వ్యయం అంచనా పెంచిందని, ఇది భద్రాచలం ప్రాంతానికి ముంపు ప్రమాదం పెరిగే అవకాశం ఉందని అన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలం ముంపు పై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో తక్షణమే రీ సర్వే చేయించాలని ఆయన పేర్కొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడండి

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :



1/70 చట్టానికి వ్యతిరేకంగా కబ్జాకు గురవుతున్న భూములను అధికారులు కాపాడాలని ఆదివాసీ సంఘం నాయకుడు సొంది మల్లుదొర డిమాండ్ చేశారు. శనివారం దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో ఈ మేరకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని శనివారం అందించారు. ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలను కాపాడాలని, కబ్జా చేసుకున్న స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూసం రామ్మూర్తి, తెల్లం నారాయణ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## పే స్కేలు, పెండింగ్ వేతనాలు తక్షణమే విడుదల చేయాలి

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ లు పనిచేస్తున్న ఉద్యోగుల పే స్కేలు, పెండింగ్ వేతనాలు త్వరగా విడుదల చేయాలని, లేని యెడల సమ్మెకు వెళ్తామని ఉద్యోగులు నల్లా బ్యాడ్జీలను ధరించి పెన్ డౌన్ శనివారం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంత కాలం నుండి వేతనాలు ఆలస్యంగా వస్తున్నాయని, 3 నెలల వేతనం పెండింగ్లో ఉందన్నారు. వేతనము లేకుండా జీవనం గడపడం చాలా కష్టంగా ఉందని, ఉద్యోగులుగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామన్నారు. స్కూల్ ఫీజులు, వంట సామాన్యు, ఇంటి కిరాయి, కరెంట్ బిల్లు, పాల బిల్లు, నెల నెల ఈఎంఐలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఆఫీసుకు వెళ్లడానికి పెట్రోల్ ఛార్జీలు, ఆటోఛార్జీలు కూడా లేవని, పండుగలు కూడా సంతోషంగా చేసుకోలేకపోతున్నామన్నారు. సెలవు దినాలలో ఇచ్చిన టార్గెట్లు కూడా పూర్తి చేశామని, రాత్రింబవళ్ళు నిద్రలు లేక గత 20 రోజుల నుండి పని చేసిన మాకు భరోసా లేకుండా చేస్తున్నారని, జీతాలు లేక మనస్తాపానికి గురై చనిపోతున్నారని, నిన్నటికి నిన్న ఒకరు మరణించారని తెలిపారు. ఇంకా గత సంవత్సరం ముఖ్యమంత్రి పే స్కేల్ ఇస్తామని ఆదేశించిన ఇప్పటి వరకు అమలకు నోచుకోలేదన్నారు. ఈకార్యక్రమంలో ఏపీవో విజయలక్ష్మీ, సిబ్బంది సారథి, వెంకట్, స్వాతి, వెంకట లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త రామదాసు జయంతి ఉత్సవాలు

భద్రాచలం కల్చర (ప్రభాతవార్త:

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో భక్తాగ్రేసరుడు శ్రీ భక్త రామదాసు 392 జయంతి ఉత్సవాలను శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభించారు. గత 20 సంవత్సరాల నుండి శ్రీ భక్త రామదాసు జయంతి ఉత్సవాలను శ్రీ సీతారామచంద్ర దేవస్థానం వారు నిర్వహిస్తున్నారు. ముందుగా దేవస్థానం ఆలయ అర్చకులు భక్త రామదాసు విగ్రహానికి అభిషేకం నిర్వహించి రామదాసు యొక్క చిత్రపటంతో నగర సంకీర్తన గావించారు..మొదటిరోజు అనేకమంది సంగీత విద్వాంసులు మరియు వాయిద్య కళా కారుల బృందం గోష్టి గానం తో భక్త రామదాసు నవరత్న కీర్తనలను ఆలపించారు. అదేవిధంగా కంచర్ల గోపన్న భక్త రామదాసుగా మారిన విధానం గురించి, ఆయన చరిత్ర గురించి విద్వాంసులు భక్తులకు తెలియజేశారు. ఇట్టి జయంతి వేడుకలలో కంచర్ల గోపన్న వంశస్తులైన కంచర్ల శ్రీనివాస్ నాగలక్ష్మి దంపతులు పాల్గొన్నారు

## 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఐటీసీ పీఎస్పీడీ సారపాక సౌజన్యంతో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న సమయంలో బిస్కెట్లు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు. మండల పరిధిలోని నర్సాపురంలో ఉన్న సూదిరెడ్డి ఆదిరెడ్డి, ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో కమీషనర్ ఆఫ్ డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాలతో అల్పాహార కార్యక్రమాన్ని పాఠశాల హెచ్.ఎం బెక్కంటి శ్రీనివాసరావు ప్రారంభించారు. 10వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాలు, సూచనలు, విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని, తద్వారా పరీక్ష ఫలితాల్లో మెరుగైన స్థానాన్ని సంపాదించవచ్చునని పాఠశాల హెచ్.ఎం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీ.హెచ్.శ్రీనివాసరావు, సీ.హెచ్.అనిల్కుమార్, ఏ.నాగేశ్వరరావు, వెంకట్రావు, రామారావు, శ్రీనివాసు, రత్నకుమారి, మధుసూదన్రావు, కేజీయ, తిరుపతిరావు, రాంజీ, సాయికుమారి, విజయబాబు, స్వామి, శేషయ్య, సరోజిని, సునీతలతో పాటు రిసోర్స్ పర్సన్ దుర్గారావు, అమ్మ ఆదర్శ పాఠశాల స్కావెంజర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**-పర్ణశాలలో :** పర్ణశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని ఎంఈవో సున్నం సమ్మయ్య ప్రారంభించారు. ప్రతి విద్యార్థికి రోజుకు రూ.15లు చొప్పున 38 రోజులకు ప్రభుత్వం అల్పాహారం నిమిత్తం నిధులు మంజూరు చేసిందని, దుమ్ముగూడెం మండలంలో మూడు జిల్లా పరిషత్ పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించామని ఎంఈవో తెలిపారు.



## రాష్ట్ర బిసి ఆర్గనైజింగ్ సెక్రటరీగా గోడిశాల నియామకం

పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 1.



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోడిశాల రామనాధంను రాష్ట్ర బిసి ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమిస్తూన్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటన విడుదల చేసారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి జిల్లా ఇంచార్జి బుర్ర సోమేశం గౌడ్ చేతులమీదుగా శనివారం రామనాధం నియామక పత్రన్ని అందుకున్నారు.అనంతరం రామనాధం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలం పనిచేసిన తనకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పించి తగిన గౌరవం ఇచిందన్నారు.పార్టీ కోసం,బీసీ సంక్షేమం కోసం భవిష్యత్ లో మరింత కృషి చేస్తానని అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హయాంలో బిసిలకు అధిక ప్రాధాన్యత దక్కుతుందని, అందుకు తనకు లభించిన పదవే నిలువెత్తు సాక్ష్యం అని గోడిశాల రామానాదం పేర్కొన్నారు.తనను గుర్తించి పదవి ఇచ్చినందుకు పెద్దలకు,నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే

అశ్వాపురం, (ప్రభాతవార్త, జనవరి 01.

అశ్వాపురం మండలం, మొండికుంట గ్రామం లో సిపిఐ పార్టీ సీనియర్ నాయకురాలు గణేశుల అమ్మాజీ అనారోగ్యంతో మరణించారని విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానకు వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. సిపిఐ రాష్ట్ర నాయకులు బొల్లోజు అయోధ్య,నెల్లిపాక సొసైటీ అధ్యక్షులు తుక్కాని మధుసూదన్ రెడ్డి,అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, నాయకులు గాదె కేశవరెడ్డి, మొండికుంట మాజీ ఎంపీటీసీ కమటం నరేష్,ఓరుగంటి రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్‌లో బ్రైడల్ జ్యువెలరీ షో

**10 రోజులపాటు ప్రత్యేక ప్రదర్శన**

**భారీగా తగ్గింపు ధరలు**



**ఖమ్మం ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, అతిపెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, తమ "బ్రైడల్ జ్యువెలరీ షోఖిని మలబార్ గోల్డ్ డైమండ్స్, ఖమ్మం షోరూంలో ప్రారంభించారు. ఈ "బ్రైడల్ జ్యువెలరీ షో 01 ఫిబ్రవరి నుండి 10 ఫిబ్రవరి, 2025 వరకు కొనసాగుతుంది. భిన్న ప్రాంతాలు, విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నవ వధువుల కోసం కళాత్మకంగా రూపొందించిన ఆభరణాలు ప్రదర్శించ బడతాయి. కొత్త పెళ్లికూతురి అందచందాల నుండి పొందిన ప్రేరణతో విస్మయపరిచే ఆభరణాల సేకరణలను ఈ ప్రచారంలో భాగంగా ప్రదర్శిస్తోంది మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్.అంతే కాకుండా, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఇతర బ్రాండ్లు అయిన భారతీయ వారసత్వ ఆభరణాలు మరియు హస్తకళారూపాల ఆభరణాల బ్రాండ్ ఖిడివైన్‌ఖి, వజ్రాభరణాల బ్రాండ్ ఖిమైన్‌ఖి, అన్ కట్ వజ్రాభరణాల బ్రాండ్ ఖిఎరాఖి మొదలైనవి కూడా ఈ ప్రచారంలో చోటుచేసుకున్నాయి. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వన్ ఇండియా వన్ గోల్డ్ రేట్ అనే ప్రచారం ప్రారంభించింది ఇందులో భాగంగా భారత దేశ వ్యాప్తంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూములలో ఒకే ఉత్తమమైన ధర వినియోగదారులకి అందించడం జరుగుతుంది. అని నిర్వాహకులు తెలియజేసారు షోరూం మేనేజర్ ఎర్రబోయిన రామారావు, స్టోర్ హెడ్ ఎం విష్ణు మాట్లాడుతూ.. ఈ ప్రత్యేక ఆఫర్లో దాదాపు 25 తగ్గింపు ధరలతో బ్రైడల్ జువెలరీ షోలో అమ్మకాలు సాగిస్తామన్నారు. బ్యూటిషన్ ప్రియాంక, బ్యాంకు ఉద్యోగిని సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.





ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్

## 20,21డివిజన్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

**పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్**

**ఖమ్మం కార్పొరేషన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య శనివారం 20,21 డివిజన్లో పర్యటించి అడివిజన్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులను పరిశీలించారు. దానిలో భాగంగా 120 మంది వర్కర్లతో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ ఏర్పాటు చేసి ముఖ్యంగా ఆ డివిజన్లోని కాలువలు, రోడ్లపక్కన ఉన్నటువంటి పిచ్చి మొక్కలు డిబ్రిస్, చెత్తకుప్పలని శుభ్రం చేయటం ప్రతి ఒక్క కాలువ శుభ్రపడేలా నీరు ఎక్కడ ఆగకుండా కాలువలో ఉన్న పూటకిని తీసేసి అది తక్షణమే ట్రాక్టర్ ద్వారా తరలించడం రోడ్డు వెంబడి తొలగించినటువంటి పిచ్చి మొక్కలు చెత్తని చెత్తకుప్పలని ఎత్తిచి శుభ్రంగా ఉండేలా చూడాలని సానిటరీ సూపర్వైజర్ మరియు సానిటరీ ఇన్స్పెక్టర్లని ఆదేశించడం జరిగినది. ఈ స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించిన డివిజన్లో ఎక్కడ కాలువల శుభ్రం చేయకుండా రోడ్ వెంబటి చెత్త కనిపిచ్చొద్దని సానిటరీ సూపర్వైజర్ గారిని ఆదేశించారు.

## బాధిత కుటుంబానికి భద్రతా పరిహారం



**క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**
జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు చేతుల మీదుగా శనివారం బాధిత కుటుంబానికి భద్రత పరిహారం కింద ఎక్స్రేషియా చెక్కును అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయం లో సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కానిస్టేబుల్ పి వెంకటకృష్ణ కుటుంబ సభ్యులను కమిషనరేటుకు పిలిపించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి ప్రభుత్వపరంగా రావాల్సిన రూ 7,99, 790 లక్షల విలువ చేసే చెక్కును అందిం చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శాఖా పరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నా మన్నారు పోలీసు అధికారులు అందు బాటులో ఉంటూ మృతిడి కుటుంబాలకు చెందిన పోలీస్ శాఖఅన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పించారు.

# విలువలతో కూడిన విద్య న్యూఇరాకే సాధ్యం





**ఘనంగా న్యూఇరా 30 వసంతాల వేడుకలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
విలువలతో కూడిన విద్య అందించడంలో న్యూఇరా పాఠశాలకే సాధ్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. న్యూఇరా విద్యాసంస్థల 30వ వార్షికోత్సవ వేడుక శనివారం పాఠశాల ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు టెక్స్టైల్ శాఖమాత్యులు తుమ్మల నాగేశ్వరరావు హాజరైయ్యారు. అతిధుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో ప్రారంభమై చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రాంగణమంతా హోరెత్తింది. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. న్యూఇరా విద్యాసంస్థల ముప్పై వసంతాల సుదీర్ఘ ప్రస్తానాన్ని కొనియాడారు. విలువలతో కూడిన విద్యను అందించడం న్యూఇరాకు మాత్రమే సాధ్యమని అభినందిస్తూ, ఈ ప్రస్తానం శతాబ్ది ఉత్సవాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ. . సువిశాల దృక్పదం, విద్యాదార్శనీకత మరియు క్షేత్రస్థాయి లక్ష్యాల ఉద్దేశంతో స్థాపించబడిన విద్యాసంస్థలు మాత్రమే సుదీర్ఘకాలం మనుగడ సాగిస్తాయని, దీనికి నిదర్శనమే న్యూఇరా విద్యాసంస్థలు అని కొనియాడారు. ప్రముఖ కవి ఫెమా కన్వీనర్ మువ్వ శ్రీనివాసరావు, యమ్. వీరారెడ్డి టి.పి.జె.ఎమ్.ఎ ఉపాధ్యక్షులు,కె. ప్రభాకర్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా టి.పి.డి.ఎమ్.ఎ అధ్యక్షులు, జి కాంతారావు ట్రస్మా అధ్యక్ష్యులు, కె. నవీన్ బాబు డైరక్టర్ ప్రియదర్శిని విద్యాసంస్థలు , పువాళ్ళ దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూ రమణారావు స్వప్నించిన కల సాకారమైంది అని ఈ సంస్థ మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల చైర్మన్ ఇంజం వెంకట రమణారావు మాట్లాడుతూ తన సుదీర్ఘమైన కల సాకారమైనది అనడానికి ఈ ముప్పై వసంతాల వేడుక నిదర్శనం అన్నారు. ఈ ముప్పై సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో మా ఈ విద్యాసంస్థ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థుల అవసరాలనుతీరుస్తూ తిరుగులేని విద్యాసంస్థగా నిలబడింది అని అన్నారు. పాఠశాల డైరక్టర్ డాక్టర్ భూమేశ్వరరావు పోతినేని మాట్లాడుతూ తమ విద్యాసంస్థలలో చేరే ప్రతి ఒక్క విద్యార్థికి విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్యనందించడమే తమ ముందున్న లక్ష్యం అని, భవిష్యత్లో తెలంగాణ రాష్ట్రంలోనే నెం.1 విద్యాసంస్థగా నిలబెట్టే ప్రణాళికలతో ముందుకువెళుతున్నామని, ఈ ప్రయాణంలో సహకరించిన తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ కార్యకర్త మృతి పట్ల వడ్డేబోయిన నరసింహారావు సంతాపం

**ఖమ్మం కార్పొరేషన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



ఖమ్మం నగరంలోని 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగిశెట్టి రాధాకృష్ణ తండ్రి నాగేశెట్టి వెంకటేశ్వర్లు గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడం జరిగింది. విషయం తెలియగానే రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. వడ్డెబోయిన, నరసింహారావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ..వెంకటేశ్వరరావు మృతి డివిజన్ కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టమని ఒక మంచి కార్యకర్తని కాంగ్రెస్ పార్టీ కోల్పోయింది అని విచారం వ్యక్తం చేశారు. తర్వాత జరిగిన అంతిమయాత్ర లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దాసరి పూర్ణ ,బండారు శ్రీనివాస్, మార్కంపూడి నాగభూషణం, రాకుండే కృష్ణ , అని శెట్టి గిరి, నోముల శ్రీనివాస్, చిరంజీవి, కందికొండ శ్రీను పాల్గొన్నారు.

## నేడు వైరా రానున్న డిప్యూటీ సీఎం

**పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న భట్టి**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**
డిప్యూటీ చీఫ్ మినిస్టర్ రాష్ట్ర ఆర్థిక విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేడు ఖమ్మం జిల్లా పర్యటనకు రానున్నారు. ఆదివారం ఉదయం హైదరాబాద్ ప్రజా భవన్ నుండి బయలుదేరి 11 గంటలకు ఖమ్మం జిల్లా వైరా చేరుకుంటారు. వైరాలో అధికారులతో అనధికారులతో ఆయన మాట్లాడతారు. ఆ తర్వాత తమ కుటుంబానికి సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొంటారు ఆ తరువాత మధ్యాహ్నం ఒంటిగంటకు వైరా నుండి బయలుదేరి మధిర చేరుకుంటారు.

## మూడవ రాష్ట్ర స్థాయి మహిళా న్యాయవాదుల క్రీడల పోటిలు

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త**
తాళ్లురి సాహోస్ చౌదరి మెమోరియల ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా క్రికెట్ పోటిలు, కబడ్డీ పోటీలను శనివారం సర్దార్ పటేల్ స్టేడియం లో నిర్వహించారు. ఈ క్రికెట్ పోటీలకు ముఖ్య అతిదిగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సూరపల్లి నందా, జిల్లా ప్రదాన న్యాయమూర్తి జి. రాజ గోపాల్ పాల్గొన్నారు. ఈ పోటిలలో వివిద జిల్లా ల బార్ అసోసియేషన్ మహిళా క్రీడకారులు పాల్గొన్నారు. క్రికెట్ పోటిలను సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించారు. ఈ క్రికెట్ పోటిలను హైకోర్టు న్యాయమూర్తి సూరపల్లి నంద, జిల్లా ప్రదాన న్యాయమూర్తి జి. రాజగోపాల్ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు కె.ఉమాదేవి, వెంపటి అపర్ణ, ఎం. అర్చనా, డి. రాంప్రసాద్ రావు, కె.వి.చంద్రశేఖర్ రావు, ఎం. కల్పనా, కాసరగడ్డ దీప, బిక్కం రజని, ఏపూరి బిందుప్రియా, శివరంజని, వినుకొండ మాధవి, శీనయ్య న్యాయమూర్తులతో పాటు బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, తాళ్లురి దిలిప్, రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, బార్ అసోసియేషన్అధ్యక్షుడు నేరెళ్ళ శ్రీనివాసరావు, చింతనిప్పు వెంకట్ , సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.




# మణుగూరు ఏరియాలో 119 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

**- ఇదే స్ఫూర్తితో అందరూ పని చేయాలి**

**- మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మీపతిగౌడ్**



*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 01 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జనవరి మాసానికి నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 11 లక్షల78 లక్షల టన్నులకు గాను 13లక్షల 99వేల 875 లక్షల టన్నులు సాధించి ఏరియాలో 119 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదుచేసినట్లుఏరియా ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మీపతిగౌడ్ అన్నారు. ఆయన శనివారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమిష్టి కృషితో సాధ్యమైనంత వరకు రక్షణతో కూడిన ఉత్పత్తి పైనే ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. జనవరి మాసంలో మణుగూరు ఏరియా 119 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు కృషి చేసిన ప్రతి క్కరికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో అందరూ పని చేయాలన్నారు. అదేవిధంగా జనవరిలో ఏరియా 12లక్షల 10వేల 347 టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఓవర్ బర్డెన్ డిపార్ట్‌మెంటల్‌గా 15.50 లక్షల కూయబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 16లక్షల 10వేల క్యూబిక్‌మీటర్లు వెలికితీసి 104శాతం నమోదు చేశామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, మణుగూరుఓసీ పీవో శ్రీనివాసచారి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(ఫైనాన్స్) అనురాధా, డాక్టర్ శేషగిరిరావు, పర్యావరణ అధికారి జె.శ్రీనివాసరావు, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శ్రీమార్కెండేయ జయంతి వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 01 :*



మణుగూరు పద్మశాలీ సేవాసంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక పద్మశాలీభవన్ నందు శ్రీమార్కెండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం రాష్ట్రకార్యదర్శి డాక్టర్ దుస్సా సమ్మయ్య శ్రీమార్కెండేయ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీమార్కెండేయ వంశంలో జన్మించడం పద్మశాలీల అదృష్టమని, పద్మశాలీలందరూ ఐక్యంగా వంశ అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోటా శ్రీనివాస్, ఉపాధ్యాక్షులు మహేశ్వరపు రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు, ఉపాధ్యక్షులు అందె వెంకటేశ్వర్లు, కొరివి బసవయ్య, ఎనకాల వెంకన్న, జాగిరపు కనకయ్య, సిరిపురం కోటేశ్వరరావు, తాడి సత్యనారాయణ, కొరివి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయసత్కారం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 01 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని పీకేఓసీ-2లో డంపర్ ఆపరేటర్‌గా పనిచేస్తూ పదవీవిరమణ పొందిన ఎం.సురేష్‌ను స్థానిక పీవీకాలనీ గోల్డెన్ ఫంక్షన్‌హాలు నందు శనివారం తోటి ఆపరేటర్లు ఆత్మీయ సత్కారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నేతలు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, ఎస్.గట్టయ్య, గని మేనేజర్ కె.సురేష్‌కుమార్, వెల్ఫేర్ ఆఫీసర్ ఓంకార్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రంకు గజమాలతో సన్మానం

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయానికి నూతన రిజిస్టార్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రంకు కేయూలో పనిచేస్తున్న మాదిగ పార్ట్ టైం, కాంట్రాక్ట్ అధ్యాపకులు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ రామచంద్రం మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కలిగించిన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ యూనివర్సిటీ అభివృద్ధి కోసం ఎల్లవేళలా పాటుపడతానని, ముఖ్యంగా టీచింగ్ సిబ్బంది యొక్క సమస్యలు పరిష్కరించడంలో తాను ముందుండి నడిపిస్తానని, చాలా బాధ్యతతో కూడిన పదవిని సమర్థవంతంగా నిర్వహించి యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తానని, ఇంత ఘన సన్మానాన్ని ఇచ్చిన నాజాతి అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు డా.డి.బిక్షపతి, డా.ఓ.రవీందర్, డా.సిహెచ్ జకుమార్ పార్ట్ టైం అధ్యాపకులు డా. మోహన్, డా.ఎ.రవీందర్, డా.ప్రవీణ్, డా.సతీష్, డా.సంజీవ్ డా.చందర్ మాణిక్యం, డా.ఎడ్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలల్లో ఉన్నత ప్రమాణాలతో విద్యాబోధన

**- సింగరేణి జీఎం(ఎడ్యుకేషన్) అండ్ సెక్రెటరీ గుండా శ్రీనివాసరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 01 :*




సింగరేణి పాఠశాలల్లో ఉన్నత ప్రమాణాలతో విద్యాబోధన జరుగుతుందని, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పింస్తున్నామని సింగరేణి జీఎం(ఎడ్యుకేషన్) అండ్ సెక్రెటరీ గుండా శ్రీనివాసరావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పీవీకాలనీ సింగరేణి పాఠశాల 47వ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణి పాఠశాలల్లో ఉన్నతమైన విద్యతో పాటు వైజ్ఞానిక సృజనాత్మకతను కూడా బోధిస్తున్నామని, విద్యార్థులు నేడు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాల్లో తమ ప్రతిభను చాటుతూ కీర్తి గడిస్తున్నారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావంతో చదువుకొని ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. తొలుత ఆయన జ్యోతి ప్రజ్వళన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏరియా ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మీపతిగౌడ్, ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, పాఠశాల కరస్పాండెంట్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, పాఠశాల హెచ్‌ఎం ఈజీఎస్ స్వరూపారాణి, గుండా శ్రీదేవి, ఆర్.కళ్యాణి, ఎస్.అనురాధా, ఎం.కృష్ణబాబు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవీవిరమణ సన్మానోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 01 :*

మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐగా పనిచేసి పదవీవిరమణ పొందిన నిజాంఅలీని శనివారం ఏరియా ఇల్లందుగెస్ట్ హౌస్ నందు పోలీసు అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, సీఐ సతీష్‌కుమార్, ఎస్సై మేడా ప్రసాద్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## త్రాగునీటి సమస్యలు తలేత్తకుండా ముందస్తు చర్యలు

**ఎంపిఓ వెంకటేశ్వరావు.**

*పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 1.*



మండల వ్యాప్తంగా వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాలలో ప్రజలకు తాగునీటి సమస్యలు తాలేత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని మండల పంచాయతీ అధికారి కే వెంకటేశ్వరరావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మాట్లాడుతూ పంచాయతి కార్యదర్శులు తమ తమ పరిధిలో ఉన్న గ్రామాలలో నీటి ఎద్దడిని ముందుగా గుర్తించాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీల పరిధిలో ప్రజలకు త్రాగునీరు (మిషన్ భగీరథ) అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఎక్కడైనా నీటి కొరత తలెత్తితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. త్రాగునీటికీ ఇబ్బంది లేకుండా బోరుబావులుకు, చేతిపంపులకు ముందస్తు మరమ్మత్తులు చేపట్టి పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా సిద్ధం చేస్తామన్నారు. పైప్ లైన్లు,మోటార్లను సరిచూసుకోవాలని ఇట్టి పనులలో నిర్లక్ష్యం తగదని కార్యదర్శులు హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## కేయూలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల ఆచార్యుల వయస్సు 60సంవత్సరాల నుండి 65 సంవత్సరాలకు పెంచినందుకుగాను కేయు అధ్యాపకులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్యాంపస్ కళాశాల ప్రిన్సిపల్ ఆఫీస్ ఆవరణంలో పాలాభిషేకం చేశారు. క్యాంపస్ కళాశాల ప్రిన్సిపల్ పాలకమండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్, డాక్టర్ బి రమ డాక్టర్ సిహెచ్ రాజు ఇతర అధ్యాపకులు డాక్టర్ వెంకటయ్య, డాక్టర్ శాస్త్రి డాక్టర్ భారవి శర్మ, డాక్టర్ రాధిక, రాణి, డాక్టర్ సంకినేని వెంకటయ్య, డాక్టర్ రాజకుమార్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.



# ఇల్లందు నడి బొడ్డుపై ఆర్థిక అరాచకత్వం

**సిండికేట్ పేరుతో ప్రజల నిలువు దోపిడి..**

**అడ్డు అదుపు లేని అక్రమ మద్యం వ్యాపారం..**

ఇల్లందు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: పోరాటాల పురిటిగడ్డగా పేరున్న ఇల్లందులో అనేక అరాచకాలు జరుగుతున్న వివిధ రాజకీయ పార్టీలు, పక్షాలు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.. మద్యం వ్యాపారులు ఆర్థిక అరాచకత్వంతో పెట్రేగిపోతున్నా సమాజం ప్రేక్షకపాత్ర వహిస్తుందనే చూస్తున్నది.. అక్రమ మద్యం వ్యాపారం నడిబొడ్డులో నగ్నంగా నాట్యం ఆడుతుండగా దీనిని అడ్డుకునే వారు లేకపోవడంతో సామాన్య ప్రజానీకం జేబులు గుల్ల అవుతున్నాయి.. పట్టణంలో ఉన్న 8 వైన్ షాపుల్లో లభించాల్సిన రెగ్యులర్ బ్రాండ్లు బెల్ట్ షాపులకు తరలిపోతూ కరాల నృత్యం చేస్తున్నాయి. ఎం ఆర్ పి ధరలకు దొరకాల్సిన బ్రాండ్లు ఒక్కో బాటిల్ పై 40 నుండి 50 రూపాయల వరకు అదనంగా బెల్ట్ షాపుల్లో అమ్ముతున్నారు. అయితే సిండికేట్ వ్యాపారులు ఒక్కో క్వార్టర్, బీరు బాటిల్స్ పై ఎం ఆర్ పి కంటే 25 రూపాయలు అదనంగా రేటు పెంచి బెల్ట్ షాపులకు ఇస్తున్నారు. దీంతో బెల్ట్ షాప్ నిర్వాహకులు మరో 20 నుండి 25 రూపాయలు పెంచి ప్రజలకు అమ్ముతున్నారు. మొత్తంగా 40 నుండి 50 రూపాయల వరకు ప్రజలు అధికంగా చెల్లించాల్సిన పరిస్థితి. ఇక వైన్ షాపుల్లో ఉండాల్సిన రెగ్యులర్ మద్యం బ్రాండ్ల స్థానంలో కనిపించని, ఎరుగని రీతిలో కొత్త కొత్త బ్రాండ్లు దర్శనమిస్తున్నాయి. అది చూసిన మద్యం ప్రియులు షాక్ కు గురవుతున్నారు. రెగ్యులర్ బ్రాండ్లు ఎందుకు ఉంచడం లేదని ప్రశ్నిస్తే ఇష్టం ఉంటే తాగండి లేకపోతే లేదని కౌంటర్ లోని వ్యక్తులు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వాపోతున్నారు. ఇక చేసేదేమీ లేక కొంతమంది ఉన్న వాటితో సరిపెట్టుకుంటుండగా మరి కొంతమంది షాపు నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాగ్వాదానికి దిగుతున్నారు. అయినా అధికారులకు చీమకుట్టినట్టైనా లేని పరిస్థితి. షాపుల వద్ద జరుగుతున్న విషయాలను ఎక్సైజ్ అధికారుల వద్దకు వెళ్లి చెప్తే మీరు చెప్పే విషయం ఇంతవరకు తెలవదని, మాకు సమాచారం లేదని రొటీన్ డైలాగులు



కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అవసరమైతే ఫిర్యాదు చేయండి పరిశీలించి చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారని వాపోతున్నారు. ఫిర్యాదు చేసినా వారు చర్యలు తీసుకునేది లేదని స్పష్టంగా చెబుతున్నారు. ముడుపులు తీసుకొని మూలుగుతున్న వైనం...సిండికేట్ వ్యాపారులు ఇచ్చే ముడుపులు తీసుకుని కార్యాలయాల్లో అధికారులు ములుగుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలు కట్టే పన్నుల నుండి నెల నెల లక్షల రూపాయల వేతనాలను తీసుకుంటున్న అధికారులు తమ విధులను మర్చిపోతున్నారు. ప్రభుత్వ నియమ, నిబంధనలను పాటించి, అమలు చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రహం వ్యక్తం చేస్తున్నారు. నెలవారీ వచ్చే వేతనాలతో పాటు మామూలు పుచ్చుకుంటూ కార్యాలయాల్లో ఫ్యాన్లు, ఏసీల కింద సేద తీరుతున్నారనే విమర్శలు ఉన్నాయి. కొంతమంది అధికారులు అయితే ఇంటి నుండి వచ్చేటప్పుడు డైజిన్ (తిన్నది జీర్ణం అయ్యేందుకు) టాబ్లెట్లు వెంట తీసుకొని వస్తున్నారని చెప్పడం విశేషం. ఎందుకంటే వాళ్లు పని చేయడం లేదు కనుక ఇంటి వద్ద తిని వచ్చింది జీర్ణమయ్యే ప్రసక్తే లేదని జనం సెటైర్లు వేస్తున్నారు. రోడ్డు పక్కనే దర్జాగా సిండికేట్ ఆఫీస్..పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపాన రోడ్డు పక్కనే ఒక షాపును అద్దెకు తీసుకున్నారు. అందులో దర్జాగా సిండికేట్ కార్యాలయాన్ని నిర్వహిస్తూ బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తూ సవాల్ విసురుతున్నారు. సిండికేట్ ఆఫీస్ నిర్వహించడం అక్రమమైన ఎవరు పట్టించుకోకపోవడంతో ధీమాతో అక్రమ మద్యం వ్యాపారం నిర్విరామంగా నిర్వహిస్తున్నారు. ఆటోలో డోర్ డెలివరీ...నిత్యవసర సరుకులు, పాలు ఇతర వస్తువులను ఆన్ లైన్లో ఆర్డర్ పెట్టుకుంటే డోర్ డెలివరీ చేయడం ఇప్పటివరకు చూశాం. కానీ ఇల్లందు మండలం, పట్టణంలో ఇంటింటికి, గల్లీలోని కిరాణా షాపులకు నిత్యం సరఫరా చేస్తున్నారు. తెల్లవారుజాము నుండే పలు ఆటోలు మండలం, పట్టణంలోని నగం ప్రాంతాలకు ఉదయం వేళల్లో, మరో సగం ప్రాంతాలకు సాయంత్రం వేళల్లో అక్రమంగా సరఫరా చేస్తున్నారు. అక్రమ మార్గంలో మద్యం వ్యాపారం నిర్వహిస్తూ కోట్లు కొల్లగొడుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో ప్రజలే అక్రమ మద్యం వ్యాపారంపై తిరుగుబాటు చేసే పరిస్థితులు నెలకొన్నాయి.

**సిండికేట్ ఆగడాలను అరికట్టాలి: పడిదల నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఇల్లందు.**



ప్రభు త్వ నిబంధనలకు విరుద్ధంగా ఇల్లందులో అక్రమ వ్యాపా రం జరుగుతున్నది. అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించేందుకు మద్యం వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడ్డారు. వారి ఆగడాలను అరికట్టాలి. వైన్ షాపుల్లో దొరికే రెగ్యులర్ బ్రాండ్లను బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు. అక్కడ అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఒక్కో వాటర్ బాటిల్ పై సుమారు 50 రూపాయలకు పైగా అదనంగా తీసుకుంటున్నారు. తక్షణమే స్థానిక, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు మద్యం మాఫియాకు చెక్ పెట్టాలి. లేని పక్షంలో ఆందోళనకు దిగుతాం.

# ఇందిరానగర్ ను రెవెన్యూగా మార్చాలి: సిపిఎం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: ఇల్లందు మండలంలోని 603 సర్వే నెంబర్ లో గల ఇందిరానగర్ గ్రామపంచాయతీ ని ఫారెస్ట్ భూ భాగంలో ఉందని కారణాలు చూపుతూ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఫారెస్ట్ అనుమతులు తప్పనిసరి అని అధికారులు పేర్కొనడం సరైనది కాదని సిపిఎం నాయకులు అన్నారు. దశాబ్దాలు గడుస్తున్నా గాని ఫారెస్ట్ భూములుగా చూపుతూ అధికారులు ప్రజలతో ఆడుకుంటున్నారని తక్షణమే 603 సర్వే నెంబర్ లో గల జన ఆవాసాలను రెవెన్యూలోకి మార్చాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ లో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించడం ప్రారంభించారు. ఈ సందర్భంగ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ లు మాట్లాడుతూ 1976 సంవత్సరం లోనే ఈ ప్రాంత పరిధిలో బీసీ కార్పొరేషన్ ఇండ్ల నిర్మాణానికి నిధులు కేటాయించి 350 ఇండ్లు నిర్మించి బీసీ కాలనీ (వడ్డెర కాలనీ) ఏర్పాటు చేసి ఇందిరానగర్ గా పేరు పెట్టడం జరిగిందని, ఆ తర్వాత 1985లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల



స్థలాల పోరాటం నిర్వహించి సుందరయ్యనగర్ లో 250 పై గా ఇండ్లు ఏర్పాటు చేసి పొజిషన్ సర్టిఫికెట్లు, అసైన్మెంట్ పట్టాలు ఇప్పించడం జరిగిందని అన్నారు. దశాబ్దాలు గడుస్తున్నా గాని ఇంకా ఈ ప్రాంతం ఫారెస్ట్ భూభాగంలోనే ఉందని అధికారులు పేర్కొనడం వెనక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి, కెసిఆర్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి, డబుల్ బెడ్ రూములు నిర్మాణానికి లేని ఆటంకాలు ప్రస్తుత ప్రభుత్వంలో ఎందుకు వస్తున్నాయో అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి సుదిమళ్ళ గ్రామపంచాయతీలో ఉన్న ఇందిరానగర్ ప్రాంతాన్ని నూతన పంచాయతీగా ఏర్పాటు చేసిన తర్వాత ఆవాసాలు తప్ప ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించడానికి ఖాళీ స్థలం కూడా లేకుండా పోయిందని అన్నారు. ఫారెస్ట్ భూభాగంలో ఉన్నవారిని ఆ భూభాగం నుండి బయటకు గెంటివేసిన చరిత్ర ఫారెస్ట్ అధికారులకు ఉందని అటువంటి దుస్థితి ఈ ప్రాంత ప్రజలకు కలగవద్దని కావున తక్షణమే అధికారులు స్పందించి ఫాస్ట్ భూ భాగంలో ఉన్న 603 సర్వే నెంబర్లు గల భూభాగాన్ని వెంటనే రెవెన్యూలోకి మార్చాలని లేని పక్షంలో ఆందోళన పోరాటాలకు పూనుకుంటామని అన్నారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమం లో నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహనరావు, సుందరయ్యనగర్ శాఖ కార్యదర్శి కొడెం బోస్, ఎండీ అబ్బాస్, సోమ కృష్ణ, వజ్జ సురేష్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.




## మృతి చెందిన నీరుడు చంద్రమ్మ కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

కామేపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:



కామేపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గోపాలపురంలో ఇటీవల మృతి చెందిన నిరుపేద దళిత మహిళ నీరుడు చంద్రమ్మ కుటుంబాని కి ఆర్థిక సహాయంగా 75కేజీల బియ్యంను శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు అజ్మీర అర్జున్ నాయక్, అజ్మీర రాందాస్ నాయక్, కామేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా సీతారాములు నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు బండి నర్సింహారావు, ఏనూటి శ్రీను, కాకంగి చలమయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు భూక్యా సుమన్ నాయక్, గండు సాగర్‌లు పాల్గొన్నారు.

## పి ఎస్ సి డబ్ల్యు యు రాష్ట్ర కమిటీ ఎన్నిక

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



ఇల్లెందులో జరిగిన ప్రగతిశీల కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అనుబంధ (టి యు సి ఐ) రెండవ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ గుమ్మడి నర్సయ్య, అధ్యక్షులుగా షేక్ యాకూబ్ షావలి (ఇల్లందు), ప్రధాన కార్యదర్శిగా తోకల రమేష్ (గోదావరిఖని), ఉపాధ్యక్షులుగా ఆర్ మధుసూదన్ రెడ్డి (మణుగూరు), సహాయ కార్యదర్శిగా పెద్ద బోయిన సతీష్ (కొత్తగూడెం), కోశాధికారిగా సిపై పుల్లయ్య(సత్తుపల్లి) ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పాయం వెంకన్న (ఇల్లందు) శరత్ (సత్తుపల్లి) కార్యవర్గ సభ్యులుగా కొయ్యడ శంకర్, సంజీవరెడ్డి, పులిపాక రాజేందర్, మాట్ల సమ్మయ్య, దేవి, జానీ, అశోక్, రాజశేఖర్, మరియా, ఎం చంద్రశేఖర్, శంకర్, కొత్తపల్లిరఘు, సంజీవ్ లతోపాటు మొత్తం 21 మంది సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ మహాసభలో కొన్ని తీర్మానాలు కూడా చేయడం జరిగిందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. డిబ్లాక్ బెల్ట్ క్లీనింగ్, కేటీసి పైప్ లైన్, టెండర్లను, పిలిచి నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి, ఇల్లందులో గత ఐదు నెలలుగా, వాటర్ సప్లై బెల్టు క్లీనింగ్, కార్మికులతో పని చేయించుకుని జీతం చెల్లించలేదు వెంటనే జీతాలు చెల్లించాలి, కార్మికుల వేతనాల పెంపుదలకై సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. సింగరేణిలో ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది. గైర్హాజరు పేరుతో విధిస్తున్న పెనాల్టీలను వెంటనే రద్దు చేయాలని తదితర సమస్యలపై తీర్మానం చేయడం జరిగిందని పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు.

## వార్షిక ఉత్పత్తి లక్ష్యంలో ఇల్లెందు ముందంజ

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: సింగరేణి ఇల్లెందు ఏరియాలో జనవరి మాసంలో 88 బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు ఏరియా జి.యం కృష్ణయ్య తెలిపారు. శనివారం జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ జనవరి2025 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 4.30 లక్షల టన్నులకు గాను 3.79 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 88 శాతం ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. 1.61 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.84 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా మరియు ఆర్.సి.హెచ్.పి ద్వారా 1.19 ఇల్లందు ఏరియా లో మొత్తం 3.64 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం చేసినట్లు పేర్కొన్నారు. ఏరియాకుకేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యం 30.73 లక్షల టన్నులకు గాను 36.81 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 120 శాతంతో అన్ని ఏరియాల కంటే ప్రథమ స్థానం లో ఉందన్నారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు అభినందనలు తెలిపారు.

# సండ్ర అనుచరులే దొంగలు

**సత్తుపల్లి ఫిబ్రవరి 1 ప్రభాత వార్త**

సత్తుపల్లినియోజకవర్గంలో ఇందిరమ్మ పాలన నిజాయితీగా పారదర్శకంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాఘ మయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్లు అందిస్తున్నారని ఈ పాలన చూసి ఓర్వలేక ప్రతిపక్ష బిఆర్ఎస్ నేతలు విమర్శలు చేయటాన్ని కాంగ్రెస్ నేతలు తిరిగి ఘాటుగా విమర్శించారు. సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పట్టణ పార్టీ అధ్యక్షుడు గాదే చెన్నారావు డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య మాజీ తాజా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోటసుజులా రాణి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఎమ్మెల్యే దంపతులపై చేసిన ఆరోపణలు తిప్పుకొట్టారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చుట్టూ ఉన్నవారు అంతా క్రికెట్ బెట్టింగులు పేకాట బెల్ట్ షాపులు సిండికేట్ గా ఏర్పాటు చేసి దందాలు చెలాయించి లక్షల రూపాయలు గడించారని సంగతి ప్రజలకు బాగా తెలుసు అని ఈ సందర్భంగా వారు గుర్తు



చేశారు. దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్లు వారు చేసిన తప్పులు ఎదుటివారు కూడాచేస్తారని ఊహించుకొనిచెప్పటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు గా ఉందని ఎద్దేవా చేశారు. సత్తుపల్లిలో డీటేక్స్ లు వసూలు చేస్తున్నారని విమర్శించడానికి వారి పాలన ల్లో వారి చుట్టూ ఉన్నవారు ఏమేమి దందా గిరి చేశా రో ఆత్మ పరిశీలన చేసుకోవాలని వారు హితవు పలికారు. ప్రజల కోసం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్లు రేయి పగలు నిద్ర ఆహారాలు లేకుండా ప్రజల మధ్య నుండి వారికి కావాల్సిన పనులు చేసి పెడుతున్న ఈ దంపతుల పై లేనిపోని ఆరోపణలు చేస్తే రానున్న స్థానిక సంస్థల్ ఎన్నికలలో ప్రజలు మరోసారి పిచ్చిపిచ్చిగా ఓడించి బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహా రావు మాజీ తాజా కౌన్సిలర్ దూదిపాల రాంబాబు కంటే నాగలక్ష్మి మందపాటి పద్మావతి జ్యోతి రవీందర్ రెడ్డి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.




## చిలకలగండి అమ్మవారి ఆలయంలో 4న వేలం పాట

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**

చిలకలగండి ఆలయంలో జరుగు జాతర మహోత్సవాల్లో దుకాణాల ఏర్పాటుకై ఈనెల 4న ఆలయ ప్రాంగణంలో వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఇఒ ఓ ప్రకటనలో తెలిపారు. చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో జాతర మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతాయని ఈ నేపథ్యంలో జాతరలో ఏడు రోజుల పాటు కొబ్బరి కాయలు, పూజా సామగ్రి అమ్ముకొనుటకు, లడ్డూ పులిహోర అమ్ముకొనుటకు, ఐస్‌క్రీమ్ కూల్‌డ్రింక్స్ అమ్ముకొనుటకు, కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకొనుటకు, జెయింట్ వీల్ రంగుల రాట్నం ఏర్పాటుకు గాను గాను దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు అధికారుల సమక్షంలో వేలంపాట జరుగుతుందని తెలిపారు. ది.26.03.2025 నుండి 01.04.2025 వరకూ ఏడు రోజుల పాటు దుకాణాలు నిర్వహించుకునేందుకు ఈనెల 4 తేదీ మంగళవారం మద్యాహ్నం ఆలయ ప్రాంగణంలో వేలంపాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు ముందుగా ధరావత్ సొమ్ము చెల్లించి వేలంపాట నిబంధనల మేరకు వేలంపాటలో పాల్గొనాలని పేర్కొన్నారు.

## నర్సిరెడ్డి ని గెలిపించుకుందాం

**బోనకల్. ప్రభాతవార్త,,**

ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల బోనకల్ మండలం సమన్వయ కమిటీ సమావేశం శనివారం నాడు మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ మాట్లాడుతూ శాసనమండలికి వన్నెతెచ్చిన అలుగుబెల్లి .నర్సి రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా ఉపాధ్యాయ అధ్యాపక సంఘ నాయకులు కృషి చేయాలని అన్నారు. శాసనమండలి చరిత్రలో మండలి సభలకు ఒక్కరోజు కూడా గైర్హాజరు కాని ఏకైక టీచర్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి అని ప్రశ్నించే గొంతుక ఉపాధ్యాయుల, అధ్యాపకుల పక్షాన నికరంగా నిలబడే నికార్సైన వ్యక్తిని మరొక మారు శాసనమండలికి పంపించి ఉపాధ్యాయ ,ఉద్యోగ సమస్యలు పరిష్కారంలో మనకు అండదండలు అందించే మన ఎమ్మెల్సీని గెలిపించుకోవడం ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణకు సైతం తోడు అందించిన వారు అవుతామని మేధావులైన ఉపాధ్యాయ, ఉద్యోగులు , అధ్యాపకులు ఆ దిశగా ఆలోచించి మొదటి ప్రాధాన్యత ఓటు అలుగుబెల్లి. నర్సి రెడ్డి గారి ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ సమన్వయ కమిటీ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దాబాబు, మండల అధ్యక్షులు చిన రంగారావు, ఉపాధ్యక్షులు పి. గోపాలరావు, మండల కోశాధికారి జల్లా కోటయ్య, 475 అధ్యాపకుల సంఘం నాయకులు ఆతోంటి తిరుపతిరావు. దొడ్డ. పద్మావతి, టి పి టి ఎఫ్ నాయకులు షేక్. యాకూబ్ పాషా, టీఎస్ యుటిఎఫ్ నాయకులు యం. లవకుశ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో ఆరోగ్య లక్ష్య కమిటీ మీటింగ్

**బోనకల్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని రావినూతల 4వ అంగన్వాడి కేంద్రంలో శనివారం ఆ ఆరోగ్యలక్ష్మి కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ విధి విధానాల గురించి, పిల్లల బరువులు తూచి అభివృద్ధి అంచనా వేసి బరువు తక్కువ పిల్లలకు ప్రతి రెండు గంటలకు ఒకసారి ఆహారమును అందించాలని కోరారు. అదేవిధంగా జిల్లాలో డ్రగ్స్ మాఫియా అధికంగా నడుస్తుందని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడీ టీచర్ బి శివ నాగేంద్ర తెలియజేశారు. బోనకల్ ఐకెపి మాజీ మండల సమైక్య అధ్యక్షురాలు సోనీ మాట్లాడుతూ... స్టేషన్ అంగన్వాడి ఏరియాలో ప్రైమరీ స్కూల్, అంగన్వాడి స్కూల్ లో జరిగే విద్య విధానం గురించి తెలియజేశారు. అదేవిధంగా గర్భిణీలు, బాలింతలు అంగన్వాడి పోషకాహారాలను అంగన్వాడి సెంటర్ నందు మాత్రమే తీసుకోవాలని కోరారు. ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి రంగారావు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లలను క్రమశిక్షణతో పెంచాలని, తల్లిదండ్రులు పిల్లలతో కొంత సమయాన్ని గడుపుతూ వారిని మంచి నడవడిక విద్యాబుద్ధులు నేర్పుతూ పిల్లలను దగ్గరకు తీసుకోవాలని కోరారు. ప్రైమరీ స్కూల్ నందు విద్యా విధానం గురించి పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. అదేవిధంగా 3 నుండి 6 సంవత్సరాల అంగన్వాడి పిల్లలకు అంగన్వాడి పాఠశాల నందు పూర్వ ప్రాథమిక విద్య, ఆటల పోటీలతో స్వేచ్ఛగా విద్యను అందించడం జరుగుతుందని, వారికి ప్రైమరీ స్కూల్ కు సంసిద్ధులను చేయాలని తెలియజేశారు. అనంతరం మాదకద్రవ్యాల గురించి వివరించారు. ఈ

## జమేదారుబంజరలో విషాదం
## పామాయిల్ చెట్టుపై నుండి పడి కూలి మృతి

**దమ్మపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని జమేదారుబంజరలో శనివారం విషాదం చోటు చేసుకుంది. జమేదారుబంజరకు చెందిన మొడియం రాంబాబు(38) అనే వ్యక్తి గోపాలపురంలోని ఓ రైతుకు చెందిన పామాయిల్ తోటలో గెలలు కోసేందుకు గాను కూలి పనికి వెళ్ళాడు. కాగా గెలలు కోస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు రాంబాబు కిందపడి మరణించినట్లు స్థానికులు చెబుతున్నారు. మృతుడు రాంబాబు భార్య నాలుగేళ్ళ క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా వారికి గల ఇద్దరు పిల్లలతో అతను జీవిస్తున్నాడు. అయితే ఇప్పుడు తండ్రి కూడా మరణించడంతో ఆ చిన్నారులు అనాథలయ్యారని స్థానికులు వాపోతున్నారు. కాగా చెట్టుపై నుండి కింద పడి మరణించిన ఘటనపై పోలీస్‌లు వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## వినాయకుని గుడి హుండీ ఆదాయం రూ.55785

**మధిరరూరల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

మధిరలోని మెయిన్‌రోడ్డులో ఉన్న వినాయకుని గుడి హుండీ లెక్కింపును శనివారం ఖమ్మం దేవాదాయశాఖ పరిశీలకులు ఈ.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. హుండీ లెక్కింపు ద్వారా రూ.55,785ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణాధికారి సీహెచ్.రామకోటేశ్వరరావు, అర్చకుడు హరి రవిశాస్త్రి, భక్తులు పాల్గొన్నారు.

## ఎస్టీసెల్ మధిర పట్టణ అధ్యక్షుడిగా ప్రసాద్

**మధిరరూరల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ సామాజిక విభాగాల అధ్యక్షుల నియామకాల్లో భాగంగా ఎస్టీసెల్ మధిర పట్టణ అధ్యక్షుడిగా సజ్జ ప్రసాద్‌ను నియమించారు. ఈమేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు బాణావత్ రమణానాయక్ సమక్షంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ నియామకపత్రాన్ని ప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు నియామకం చేపట్టడం జరిగిందన్నారు. పార్టీని బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలను పటిష్టం చేయడం జరుగుతుందని రానున్న స్థానిక సంస్థలు, మునిసిపాలిటీ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. తనను ఎస్టీసెల్ పట్టణ అధ్యక్షుడిగా నియమించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు, పార్టీ మండల, పట్టణ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిరియాల రమణగుప్తా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణులకు ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## దమ్మపేట మండలంలో పర్యటించిన ఐడిసి చైర్మన్ మువ్వా, ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**

ఐడిసి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణలు శనివారం దమ్మపేట మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో మేడా అప్పారావు కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్న వారు పెళ్ళికుమారుడిని అక్షింతలు వేస ఆశీర్వదించారు. మల్కారం గ్రామంలో మాజీ ఎంపిటిసి నాయుడు శ్రీను మనవడి



అన్నప్రసాన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న డేరంగుల సూర్యం, కందుల నరసయ్యలను పరామర్శించారు. పెరాలసిస్‌తో బాధపడుతున్న బొమ్మగాని జయరామ్‌ను పరామర్శించి ఆయనకు జారె ఫిజియోథెరపీ చేశారు. కొడిసెలగూడెం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన పెనుబల్లి భరత్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. గండుగులపల్లి గ్రామంలో కూకలకుంట వెంకటేశ్వరరావు సతీమణి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు అల్పాహారం ప్రారంభం

**మధిరరూరల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

పదోతరగతి విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని శనివారం మడుపల్లి జడ్పీఉన్నత పాఠశాలలో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ, ఎంఈవో వై.ప్రభాకర్ ప్రారంభించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పదోతరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు బూసా కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు బి.జ్ఞానేశ్వరాచారి, ఆదాం, పైడిపల్లి కిషోర్, జ్యోతిర్మయి, శీలం శ్రీదేవి, రామచంద్రరావు, కృష్ణమూర్తి, శర్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనుల బాధ్యత ఎమ్మెల్యేదే

**మున్సిపాలిటీల్లో ఇంటి పన్నుల భారాన్ని తగ్గించాలి**

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలి**

**అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించాలి**

**సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్**

వైరా,ఫిబ్రవరి01,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులకు పూర్తి చేయాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ తీసుకోవాలని, ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేపించి వెంటనే పనులు ప్రారంభించి ప్రజా ధనం వృధాకాకుండా చూడాలని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు సమావేశం బొంతు సమత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ ఏర్పాటు వలన ప్రజలకు తగిన ప్రయోజనం ఏమిలేదని, మున్సిపాలిటీ పేరుతో ఇంటి పన్నులు పెంచి ప్రజలపై భారాలు పెంచారని, ఉపాధి అవకాశాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నానరని విమర్శించారు. మున్సిపాలిటీల్లో ఎటూ చూసినా మొండి గోడలు దర్శనం ఇస్తున్నాయని,



బిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో రూ. 30కోట్ల నిధులతో ప్రారంభించిన అభివృద్ధి పనులు ఒక్కటి కూడా పూర్తికాకుండానే మున్సిపాలిటీ పాలకవర్గం సమయం ముగిసిందని, ప్రారంభించిన అభివృద్ధి పనులన్నింటిని పూర్తి చేసి ప్రజాధనం వృధాకాకుండా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ చూడాలని కోరారు. అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు తదితర స్థానిక సమస్యలు పరిష్కరించాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, పింఛన్‌లతో పాటు అన్ని సంక్షేమ పథకాలు అన్నింటింని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు హరి వెంకటేశ్వరరావు, గుడిమెట్ల రజిత, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, అనుమోలు రామారావు, రాచబంటి బత్తిరన్నన, సంక్రాంతి నర్సయ్య, గుడిమెట్ల మోహన్‌రావు, గుమ్మానర్సింహారావు, షేక్ నాగుల్‌పాషా, కామినేని రవి, తోట కృష్ణవేణి, శాఖా కార్యదర్శులు ఒర్సు సీతారాములు, పాపగంటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇళ్ళ కేటాయింపులో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యతను ఇవ్వాలి

**ఎమ్మెల్యే కోరం కనకయ్యకు విన్నవించిన కామేపల్లి కాంగ్రెస్ నాయకులు**

కామేపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ఎస్సీ,ఎస్టీలకు అధిక ప్రాధాన్యతనివ్వాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు కామేపల్లి మాజీ సర్పంచులు అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా సీతారాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి నరసింహారావు,యువజన నాయకులు భూక్యా సుమన్ నాయక్‌లు శనివారం విన్నవించారు.కామేపల్లి పంచాయితీలో అత్యధికులు ఎస్సీ, ఎస్టీ నిరుపేదలు ఉన్నందున వారికి ఇళ్ళను మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.అదే విధంగా ఖమ్మం ఆర్టీసీ అధికారులతో మాట్లాడి కామేపల్లి మీదుగా ఊట్కూరు, గాదెపాడు బస్ సర్వీసులను కొనసాగించాలని కోరారు.గత 20రోజులుగా బస్ సర్వీసులు నిలిచిపోవడంతో ప్రజలు, ప్రయాణీకులు, విద్యార్థులు, రైతులు, చిరు వ్యాపారులు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు.సత్వరమే బస్ సర్వీసులు కొనసాగేలా చూడాలని విన్నవించారు.దీంతో ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు.

## ప్రైవేటు స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

వైరా,ఆగస్ట్01,ప్రభాతవార్త:



వైరా పోలీస్‌స్టేషన్ వద్ద ప్రధాన రహదారి ప్రక్కన ప్రైవేటు స్కూలు బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. మృతుడు వైరా మండలం దాచాపురం గ్రామానికి చెందిన మోదుగు రవి(40)గా గుర్తించారు. పోలీస్‌స్టేషన్ వద్ద ప్రధాన రహదారి ప్రక్కన ఖాళీ స్థలంలో ప్రైవేటు స్కూల్ బస్సు నిలిపి ఉంచారు. వైరా మండలం దాచాపురం గ్రామానికి చెందిన మోదుగు రవి అనే వ్యక్తి స్కూలు బస్సు ప్రక్కన నిద్రిస్తుండగా బస్సు డ్రైవర్ నిద్రిస్తున్న వ్యక్తిని గుర్తించకుండా బస్సును నడపడంతో వెనక టైర్ల క్రింద పడిపోయి మృతి చెందాడు. ప్రమాద సంఘటన గురించి తెలుసుకున్న పోలీసులు ప్రమాద సంఘటన గురించి తెలుసుకున్న పోలీసులు ప్రమాద సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతదేహానికి పంచనామా చేసి పోస్టుమార్టంకి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ట్రాలీ ఆటో పల్టీ ముగ్గురికి గాయాలు

వైరా,ఫిబ్రవరి01,ప్రభాతవార్త:

వైరా మండలం స్టేజిపినపాక బ్రిడ్జి సమీపంలో కూలీలతో వెళుతున్న ట్రాలీ ఆటో ప్రమాదవశాత్తు టైర్ పగలడంతో అదుపుతప్పి రోడ్డు ప్రక్కన పంట పొలాల్లోకి దూసుకొని వెళ్లి పల్టీకొట్టింది. ట్రాలీ ముందు టైరు పేలిపోవడంతో వాహనాన్ని డ్రైవర్ కంట్రోల్ చేయలేక పోవడంతో రోడ్డు ప్రక్కన ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లి పల్టీకొట్టింది. ట్రాలీ ఆటోలో ప్రయాణిసునతన్న 11 మంది మొక్కజొన్న కూలీల్లో ముగ్గురికి గాయాలయ్యాయి. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందనిఇ వ్యవసాయ కూలీలు ఊపిరి పీల్చుకున్నారు.



## కామేపల్లి మండల వడ్డెర సంఘం అధ్యక్షులుగా రాయల వీరన్న ఎన్నిక

**ఉపాధ్యక్షులుగా చల్ల వీరన్న, ప్రధాన కార్యదర్శిగా చల్ల శ్రీరామ్**

**ప్రభుత్వం వడ్డెరల అభివృద్ధికి రూ.1000 కోట్లు నిధులు కేటాయించాలి...**

**వడ్డెర్ల అభివృద్ధికి ఏకైక పరిష్కార మార్గం ఎస్టీ జాబితాలో చేర్చడమే**

**నామినేటే పదవులలో ప్రాధాన్యత కల్పించాలి**

**వడ్డెర సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య**

కామేపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:





వడ్డె రల అభివృద్ధికి ప్రభు త్వం రూ.1000 కోట్లు నిధులు కేటాయించాలని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య డిమాండ్ చేశారు.కామేపల్లి మండలం కొత్తలింగాల ధనలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో శనివారం అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు.సమావేశంలో రాయల రమణయ్య మాట్లాడుతూ.... వడ్డెరలు బీసీ జాబితాలో ఉండడం కారణంగా విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాల్లో ఎంతో వెనుకబడి ఉన్నారని,వడ్డెర్ల అభివృద్ధికి ఏకైక పరిష్కార మార్గం ఎస్టీ జాబితాలో చేర్చడమే అన్నారు.రాష్ట్రంలో 45లక్షల మంది ఉన్న వడ్డేరులకు జనాభా ప్రతిపాదితన నామినేట్ పదవులలో ప్రాధాన్యత కల్పించాలన్నారు.అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హులైన వడ్డెరలు అందరికీ తొలి దశలోనే అవకాశం కల్పించాలన్నారు.హక్కుల సాధనకు వడ్డెరలు ఐక్యమత్యంతో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.సమావేశం అనంతరం సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. మండల అధ్యక్షులుగా జాస్తిపల్లి గ్రామానికి చెందిన రాయల వీరన్న ,మండల ఉపాధ్యక్షులుగా పండితాపురంకు చెందిన చల్ల వీరన్న, మండల ప్రధాన కార్యదర్శిగా ముచ్చర్లకు చెందిన చల్లా శ్రీరామ్‌లను ఎన్నుకున్నారు. సంఘం నాయకులు వేముల వెంకటనారాయణ, దేవండ్ల యాదగిరి, వేముల రాంబాబు, బత్తుల శ్రీనివాసరావు, రాయల కోటేశ్వరరావు, చల్ల వీరన్న, మల్లయ్య, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, మల్లయ్య పాల్గొన్నారు.

## కామేపల్లిలో ఉపాధి హామీ ఉద్యోగులు పెన్‌డౌన్

కామేపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు కామేపల్లిలో శనివారం పెన్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.గత 3నెలల నుంచి వేతనాలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ ఉద్యోగులు స్థానిక కార్యాలయం లో పెన్ డౌన్ నిర్వహించారు.తక్షణమే ప్రభుత్వం వేతనాలు విడుదల చేసి చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ప్రతి నెల 1న వేతనాలను చెల్లించాలని కోరారు.న్యాయమైన సమస్యలను పరిష్కరించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్‌లు భాస్కర్, బావుసింగ్, సుప్రియ, ఫీల్డ్ అసిస్టెంట్లు మాన్సింగ్, అజ్మీర రమేష్ నాయక్, పడిగ ముత్తిలింగం, మంజుల, కమల, కోటేశ్వరరావు, రాంబాబు, చంద్యా, శ్రీను, కృష్ణ, డి.వెంకటనర్సయ్య, పర్శియా, మేట్లు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం రీజియన్ కమిటీ అధ్యక్షుడిగా శరత్

సత్తుపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ( పి ఎస్ సి డబ్ల్యూ యు ) (టి యు సి ఐ అనుబంధం)రాష్ట్ర రెండవ మహాసభ ఇల్లందు పట్నం ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో నిర్వహించగా దిగువ తెలిపిన వారిని నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.



రాష్ట్ర కమిటీ లో సత్తుపల్లి నుంచి సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, కొత్తగూడెం రీజియన్ అధ్యక్షుడిగా అమర్లపూడి శరత్, రీజియన్ కమిటీ సభ్యులుగా రమేష్, రవి, ప్రసాద్ ను ఎన్నుకోవడం జరిగిందని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి సి వై పుల్లయ్య శనివారంతెలిపారు. సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు 56 డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నారని ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన శ్రమకు తగ్గ వేతనం ఇవ్వటం లేదని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్న రు. ఈ మహాసభలో కొన్ని తీర్మానాలు కూడా చేయడం జరిగింది. వేతనాల పెంపుదలకై సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. సింగరేణిలో ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది. గైర్హాజరు పేరుతో విధిస్తున్న పెనాల్టీలను వెంటనే రద్దు చేయాలని, ప్రతి నెల 7వ తారీకు వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, నర్సరీ సులభ్ కోల్ ట్రాన్స్పోర్ట్ లాంటి తదితర సెక్షన్లకు సీఎం పిఎఫ్ కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేతనాల పెంపదలకై తదితర సమస్యల పరిష్కారానికి సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగిందనీ వారు తెలిపారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయానికి రూ25 వేలు విరాళం



సత్తుపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి కాలనీ 7వ వీధిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి స్వర్గీయ చిన్న నాగయ్య జ్ఞాపకార్థం శ్రీమతి శేషమ్మ మరియు విద్యా భారతి కాలేజ్ యాజమాన్యంమండవ సత్యనారాయణ శ్రీమతి సుజని చి: పొడపాటి విభ, నందీప్ శ్రీమతి జాహ్నవి అల్లుడు శ్రీ మార్క్ మాన్ శిలా శ్రీమతి లావణ్య స్వర్గీయకోనేరు కోటేశ్వరరావు జ్ఞాపకార్థం శ్రీమతి బేబీ సరోజిని కుటుంబ సభ్యులు వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వచ్చి నిర్మాణం చూసి దేవాలయంలో మహారాజ పోషకులుగా కమిటీ సభ్యులకు శనివారం 25,116 రూ.లు విరాళంగా సమర్పించారు. వారిని వారి కుటుంబాన్ని శ్రీ వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని కోరుకుంటూ..... ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ బాధ్యులు శ్రీ ద్రోణంరాజు మల్లికార్జున శర్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ట ట్రస్ట్ చైర్మన్ వందనపు సత్యనారాయణ, దేవాలయ వ్యవస్థాపకులు శ్రీ రాగాల చంద్రారెడ్డి, చైర్మన్ శ్రీ సోమిశెట్టి శ్రీధర్ పాల్గొని దాతలకు కృతజ్ఞతలు తెలిపి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు.

## విద్యార్థులకు బేసిక్ మ్యాథ్స్ బుక్స్ వితరణ

మధిరరూరల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మాటూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఖమ్మం సేఫ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా బేసిక్ మ్యాథ్స్ బుక్స్ ను వితరణ చేశారు. శనివారం పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ పుస్తకాలను ఎంఈవో వై.ప్రభాకర్ చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి గణితంపై ఆసక్తి పెంచుకొని బేసిక్స్ నేర్చుకున్నట్లయితే భవిష్యత్తులో ఎటువంటి పోటీ పరీక్షల్లోనైనా సులువుగా విజయం సాధించవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీహరి, ఉపాధ్యాయులు మేడేపల్లి శ్రీనివాసరావు, కృష్ణమాచార్యులు, సంక్రాంతి శ్రీనివాసరావు, చౌడవరపు సునీత, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, షేక్.ఇబ్రహీం, బొగ్గుల శ్రీనివాసరెడ్డి, పగిడిపల్లి ఇసాక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

కల్లూరు, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త



ఖమ్మం జిల్లా నెహ్రూ యువ కేంద్ర వారి సహకారంతో పువ్వాడ నగర్ జాగృతి యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సయ్యద్ షారుక్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కల్లూరు మినీ స్టేడియం నందు వాలీబాల్, బ్యాడ్మింటన్ (షటిల్), 200 మీటర్ల రన్నింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ పత్తిపాటి నివేదిత, మండల విద్యాశాఖ అధికారి, మండల నోడల్ ఆఫీసర్ స్టాఫ్ సెక్రటరీ మోదుగు వెంకటేశ్వర్రావు, ఫిజికల్ డైరెక్టర్ భీమా వారి చేతులమీదుగా స్పోర్ట్స్ కిట్స్, మెడల్స్, మెమెంటోస్, సర్టిఫికేట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన కోచ్ వీర రాఘవయ్యకి నెహ్రూ యువ కేంద్రం ధన్యవాదాలు తెలిపింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాగమయి



కల్లూరు, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త

కల్లూరు మండలం, గనియా తండా గ్రామంలో గుగులోతు శంకర్, పద్మావతి కుమార్తె వధువు చి.శ్రీగౌరి, వరుడు చి. శ్రీకాంత్ వివాహం సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, కల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మాజీ సర్పంచ్ మోహన్, శివకుమార్ నాయక్ తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

## భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు సేవలు తక్షణమే అందించాలి



పెనుబల్లి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు సేవలు తక్షణమే అందించాలని సిఐటియూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు డిమాండ్ చేశారు. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడి సమావేశం శనివారం యూనియన్ మండల అధ్యక్షుడు గుడిమెట్ల బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని, వెల్ఫేర్ బోర్డులోని ఎనిమిది వేల కోట్ల రూపాయలను పక్కదారి మళ్ళించడం కోసం చేసే ప్రయత్నం మానుకోవాలని అన్నారు. ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, కార్మికులకు రేషన్ కార్డులు అందించాలని, 58 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు రూ. 5 వేలు పెన్షన్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల బాబు, షేక్ చిన్న రజి, షేక్ మస్తాన్, జి.వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, వి. వెంకట్రామిరెడ్డి, తడికమళ్ళ శేషగిరి, మరకాల ఆనందరావు, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన



తల్లాడ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌కి వ్యతిరేకంగా శనివారం మండల కేంద్రమైన తల్లాడలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ సామాన్యులపై భారాలు మోపే బడ్జెట్అని వ్యవసాయ ఉత్పత్తులపై మద్దతు ధర చట్టంపై బడ్జెట్‌లో ఊసే లేదని సంక్షేమ పథకాలపై కోత విధించిందని, ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన దేశంలో నిరుద్యోగ స్థాయి అత్యధికంగా ఉన్న ఉద్యోగాలు ఊసే లేని బడ్జెట్ అని విమర్శించారు. తెలంగాణ ప్రజలంతా తెలంగాణకు అన్యాయం చేసిన బడ్జెట్‌ను వ్యతిరేకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, సత్తెనపల్లి నరేష్, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, బత్తుల హరి, ఎండి. జాన్‌పాషా, మొండ్రు నాగేష్, కృష్ణ, తిరుమలగిరి, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై సండ్ర అనుచిత వ్యాఖ్యలు తగదు



తల్లాడ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌పై మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలను మండల కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. శనివారం కాంగ్రెస్ నాయకులు ఓ ప్రకటన విడుదల చేస్తూ సండ్ర గతంలో శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు అనేక అక్రమాలకు పాల్పడి అడ్డగోలుగా సంపాదించారని అలాంటి నాయకులు దయానంద్‌పై ఆరోపణలు చేయడం సరైంది కాదని అన్నారు. డిఎంఎఫ్‌టి నిధులను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి, నియోజకవర్గ అభివృద్ధి కొరకు మళ్ళీ మంజూరు చేయించుకోవడం జరుగుతుందని, బీఆర్ఎస్ హయాంలో అక్రమాలకు పాల్పడ్డారని గుర్తుచేశారు. దయానంద్‌పై ఇలాంటి ఆరోపణలు భవిష్యత్తులో చేస్తే నియోజకవర్గ ప్రజలు క్షమించరని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి, రాయల రాము, కటికి కిరణ్‌కుమార్, వారాల అజయ్, మొక్కా బసవయ్య,రవీందర్ పాల్గొన్నారు.

## పలువురిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే

తల్లాడ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త



సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మండల పరిధిలోని కలకొడిమలో, మంగాపురం గ్రామాలలో శనివారం జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో పలువురిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, దిరిశాల నరసింహారావు, రాయల రాము, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, అమర్లపూడి చింటు తదితరులు పాల్గొన్నారు.

# అంత రామమయంగా మారిన 'నేలకొండపల్లి'

**-సాదా,సీదాగా ప్రారంభమైన భక్తరామదాసు జయంతి వేడుకలు**

**-భక్తరామదాసు జయంతి వేడుకలకు గైర్‌హాజరైన మంత్రులు, జిల్లా కలక్టర్, మండల అధికారులు**

**-జయంతి ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించిన భద్రాద్రి దేవాలయం ఏఇవో**

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*

భక్తరామదాసు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి గ్రామం రామనామ స్మరణతో 'అంత రామమయం'గా మారింది. భద్రాచలం లోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మాత, పరమ భక్తాగ్రేసరుడు, ప్రముఖ వాగ్గేయకారుడు భక్తరామదాసు (కంచర్ల గోపన్న) జన్మస్దలమైన నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం నందు రాష్ట్రా భాషా సాంస్కృతికశాఖ, భద్రాద్రి సీతారామచంద్రస్వామి దేవాలయం, జిల్లా కలక్టర్, జిల్లా పాలనా యంత్రాంగం, భక్తరామదాసు విద్వత్ కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరుపనున్న భక్తరామదాసు 392వ జయంతి ఉత్సవాలు తొలిరోజైన శనివారం సాదా,సీదాగా ప్రారంభమైనాయి. ఈ జయంతి ఉత్సవాలను భద్రాద్రి దేవాలయం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భవానిరామకృష్ణ జ్యోతి వెలిగించి లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. ఇక్కడ జరిగే భక్తరామదాసు జయంతి ఉత్సవాల ప్రారంభసభకు ముఖ్య అతిధిగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలక్టర్ ముజమ్మిల్‌ఖాన్, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలతో పాటు పలువురు మండల స్దాయి అధికారులు, మరి కొందరు ప్రముఖులు గైర్‌హాజరవ్వడం గమనార్హం. వీరందరూ హాజరౌతున్నట్లు నిర్వాహకులు కరపత్రాలు, మైకుల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించినప్పటికి ఫలితం లేకపోయింది. ఈ పరిణామం నిర్వాహకులకు తీవ్ర నిరుత్సాహన్నే మిగిల్చింది. ఎవ్వరు, వచ్చినా రాకపోయినా భక్తరామదాసు జయంతి ఉత్సవాలు యధావిధిగా జరిపించేందుకు నిర్వాహకులు కంకణభద్దులై జయంతి ఉత్సవాలలో నిమగ్నమైనారు. ఇక్కడి భక్తరామదాసు జయంతి ఉత్సవాల కోసం గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి రాష్ట్ర ఆర్అండ్‌బిశాఖ మంత్రి హోదాలో తుమ్మల నాగేశ్వరరావు మంజూర్ చేసిన రూ.3కోట్ల నిధులతో నిర్మించిన భక్తరామదాసు ఆడిటోరియం లోనే భక్తరామదాసు జయంతి ఉత్సవాలు ప్రారంభం కావడం విశేషం. భక్తరామదాసు జయంతి తొలిరోజున భక్తరామదాసు ధ్యాన మందిరంలోని శ్రీసీతారామ,లక్ష్మణ స్వామి విగ్రహాలకు అభిషేకాలు, పూజాధికాలు, గోపూజ. వేదపఠనం జరిపారు. అలాగే, భక్తరామదాసు ధ్యాన మందిరం ఆవరణ లోని భక్తరామదాసు కాంస్య విగ్రహంకు మంగళవాయిధ్యాల మద్య అర్చకులు సౌమిత్రిరమేష్, భద్రాద్రి దేవస్దానం వేద పండితులు నర్సింహచార్యులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం దేవస్దానం సూపరిండెంట్ సుబ్బారావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా పర్యాటకశాఖ అధికారి సుమన్‌చక్రవర్తి, స్దానిక గ్రామ మాజీ సర్పంచ్‌లు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్. మాజీ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, మాజీ ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, భక్తరామదాసు విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవిప్రసాదు, మన్నె కోటేశ్వరరావు, వాసం లక్ష్మయ్య, పురాణం దివాకరశర్మ, భక్తరామదాస ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రిరమేష్, స్దానిక భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు ఏటుకూరి వెంకటరామారావు, కార్యదర్శి గెల్లా వెంకటరమణగుప్తా, ఉపాధ్యక్షుడు తెల్లగొర్ల చినలింగస్వామి, కోశాధికారి దండా రవీంద్రబాబు, మాజీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాసరావు, పలువురు సభ్యులు, గ్రామ పెద్దలు గుండా బ్రహ్మం, మోర మల్లయ్య, కడియాల నరేష్ , ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. అలాగే, భక్తరామదాసు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి గ్రామం లోని పాత బస్టాండ్ వద్ద గల భక్తరామదాసు విగ్రహంకు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు ఏటుకూరి వెంకటరామారావు, ప్రధాన కార్యదర్శి గెల్లా వెంకటరమణగుప్తా, ఉపాధ్యక్షుడు తెల్లగొర్ల చినలింగస్వామి, కోశాధికారి దండా రవీంద్రబాబు, సభ్యులు నంచర్ల దేవిప్రసాదు పూలమాలలు వేసి పూజలు చేసారు. అంతేకాక, భక్తరామదాసు విగ్రహంకు యువజన కాంగ్రేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ పూలమాల వేసి పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రేస్ నాయకులు సోమనబోయిన సాయినవీన్, వీరబాబు, కనమర్లపూడి అయ్యప్ప, జెర్రిపోతుల బాబి, మందడపు పృధ్వీ, రాచకొండ అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భక్తరామదాసు కీర్తనల నగర సంకీర్తన

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*

భక్తరామదాసు 392వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం ఉదయం నేలకొండపల్లి గ్రామం నందు భక్తరామదాసు విద్వత్ కళాపీఠం ఆధ్వర్యంలో భక్తులు, కళాకారులు, సంగీత అభిమానులు భక్తరామదాసు రచించిన కీర్తనలను గానం చేస్తూ ఘనంగా నగర సంకీర్తన నిర్వహించారు. స్దానిక భక్తరామదాస ధ్యాన మందిరం నుంచి ప్రారంభమైన నగర సంకీర్తన గ్రామ వీధులలో ప్రదర్శనగా తిరుగుతూ భక్తరామదాసు కీర్తనలు ఆలపిస్తూ, జైశ్రీరామ్ అంటూ నినాధాలు చేసారు. ఈ నగర సంకీర్తనలో భక్తరామదాసు వేషధారణతో స్దానిక గ్రామ పంచాయతీ శానిటరీ ఉద్యోగి పగిడికత్తుల శ్రీను ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గత మూడేళ్ళుగా గ్రామ పంచాయతీ శానిటరీ ఉద్యోగి పగిడికత్తుల శ్రీను భక్తరామదాసు వేషధారణతో భక్తులను, ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి దేవాలయం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భవానిరామకృష్ణ, భద్రాచలం దేవస్దానం సూపరిండెంట్ సుబ్బారావు, స్దానిక భక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రిరమేష్, జిల్లా పర్యాటకశాఖ అధికారి సుమన్‌చక్రవర్తి, స్దానిక గ్రామ మాజీ సర్పంచ్‌లు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, మాజీ ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, భక్తరామదాసు విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవిప్రసాదు, మన్నె కోటేశ్వరరావు, వాసం లక్ష్మయ్య, పురాణం దివాకరశర్మ, గ్రామ పెద్దలు సామాల కోటేశ్వరరావు, గుండా బ్రహ్మం, అనుమాల శ్రీనివాసరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, జెర్రిపోతుల అంజనీ, కళాకారులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అందరినీ అలరించిన భక్తరామదాసు నవరత్న కీర్తనల గోష్టిగానం

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*

భక్తరామదాసు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం నందు పలువురు సంగీత కళాకారుల బృందం ఆలపించిన భక్తరామదాసు నవరత్న కీర్తనల గోష్టిగానం అందరిని అలరించింది. 'అదిగో భద్రాద్రి, ఇదిగో గౌతమీ చూడండి', 'శ్రీరామ నామమే జిహ్వకు స్దిరమైనది', 'పలుకే బంగారమాయేనా, కోదండపాణి', 'శ్రీరాముల దివ్యనామ స్మరణ సేయుచున్న చాలు' 'రామజ్యోగి మందు కొనరే ఓ జనులార', 'తారక మంత్రము కోరిన దొరికెను ధన్యుడనైతిని ఓరన్నా' 'తక్కువేమి మనకు రాముండొక్కడుండు వరకు' అంటూ వరంగల్‌కు చెందిన విద్యారణ్య ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల, భక్తరామదాసు ప్రభుత్వ నృత్య కళాశాల సికిందరాబాద్ శ్రీమాన్ ఉమ్మడి లక్ష్మణాచార్యుల శిష్య బృందంతో పాటు స్దానిక సంగీత కళాకారులు భక్తరామదాసు కీర్తనలను అత్యంత మధురంగా ఆలపించారు. కళాకారుల బృందం భక్తి పారవశ్యంతో ఆలపించిన కీర్తనలతో సంగీత అభిమానులు, భక్తులు, ప్రేక్షకులు మంత్రముగ్దులైనారు.




## ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలి...

**నిరుద్యోగ గిరిజన అభ్యర్దులతో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి...**

**జీవో నెంబర్ 3స్దానంలో మరో జీవోను విడుదల చేయాలి...**

**టీజీ టీటీఎఫ్ రాష్ట్ర వ్యవస్దాపక అధ్యక్షులు మాలోత్ రామారావు**

*కామేపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*

టీజీ టీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు అజ్మీరా బన్సీలాల్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశంను శనివారం నిర్వహించారు.ముఖ్య అతిథిగా టీజీ టీటీఎఫ్ రాష్ట్ర వ్యవస్దాపక అధ్యక్షులు మాలోత్ రామారావు పాల్గొని




ప్రసంగిస్తూ ఏజెన్సీ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.జీవో నెంబర్3స్దానంలో మరో జీవోను ప్రకటించి ఏజెన్సీ ప్రాంతంలోని ఉద్యోగ ఖాళీలను నిరుద్యోగ గిరిజన అభ్యర్దులతో భర్తీ చేయాలని, ట్రైబల్ అడ్వయిజరి కౌన్సిల్ ఏర్పాటు చేసి ఏజన్సీ ప్రాంత గిరిజన హక్కులను కాపాడాలని కోరారు.ప్రభుత్వం స్పందించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని, ఉద్యోగుల వయోపరిమితిని పెంచాలనే ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని అన్నారు.నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీల పదోన్నతులకు అడ్డుగా మారిన అడక్వసి జీవోను రద్దు చేయాలని అన్నారు.అనంతరం ఖమ్మం జిల్లా పూర్తి స్దాయి టీజీ టీటీఎఫ్ నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా అజ్మీరా బన్సీలాల్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బానోత్ జగ్గిలాల్, జిల్లా గౌరవాధ్యక్షులుగా డి.ఈర్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ రవికుమార్, కోశాధికారిగా బి.వీరన్నలు ఎన్నికైయ్యారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు జె.బన్సీలాల్, బి.రాంసింగ్, బి.బిచ్చా, ఏ.బాబురావు, జె.వీరన్న, జిల్లా నాయకులు బి.వీరభద్రం, సోమ్లా, గణేష్, టంకు, మోహన్, రాంలాల్, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

**పీడీఎస్‌యు జిల్లా నాయకులు లక్ష్మణ్, స్టాలిన్**

*కామేపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*

ఈ నెల 4,5వ తేదీలలో భద్రాచలంలో నిర్వహించే పీడీఎస్‌యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని పీడీఎస్‌యు జిల్లా నాయకులు లక్ష్మణ్, స్టాలిన్ కోరారు.కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్ధులతో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ... రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి కోసం ఏమాత్రం కృషి చేయడం లేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు నాయకులు వెంకటేష్,అశోక్,నిఖిల్,గోపి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా హార్వెస్ట్ స్కూల్ 23వ వార్షికోత్సవం

**విద్యారంగంలో విశేష కృషి**

**చేస్తున్న హార్వెస్ట్‌కు అభినందనలు**

**మంత్రి తుమ్మల**

**నూతన విద్యారంగాభివృద్ధిలో**

**హార్వెస్ట్ మేటి**

**డి.ఇ.వో సోమశేఖర శర్మ**

**ఒత్తిడిలేని, బాల్యానికి భరోసా**

**హార్వెస్ట్ అభిమతం**

**కరస్పాండెంట్ రవిమారుత్**

*ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 1, ప్రభాత వార్త:*







హార్వెస్ట్ పాఠశాలలో 23వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు , జిల్లా విద్యాశాఖాధికారి ఇ. సోమశేఖర శర్మ , హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ...నేటి సమాజంలో పోటీతత్వం బాగా పెరిగిందని, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యావిధానంలో ఎన్నోమార్పులు చోటుచేసుకుంటున్నాయని, అందుకు అనుగుణంగా సువిశాల ప్రాంగణంలో హార్వెస్ట్ పాఠశాలను నెలకొల్పి గత రెండు దశాబ్దాలకు పైగా విజయవంతంగా ముందుకు వెళుతూ, ఎంతోమందిని ఉన్నత విద్యాలయాలకు పంపిన ఘనత ఖిహార్వెస్ట్ఖి పాఠశాలకు సొంతమని అన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి ఇ. సోమశేఖర శర్మ మాట్లాడుతూ... మారుతున్న పరిస్థితులకనుగుణంగా విద్యావిధానంలో ఉన్నత విద్యలో అనేక మార్పులకు సమయం వచ్చిందని "అన్నారు. రేపటి తరానికి కావలసిన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని, విద్యార్థినీ, విద్యార్థులు సమాయత్తం కావాలని, ఉన్న అవకాశాలను అన్నింటినీ వినియోగించుకొని, శ్రమకి, పరిశోధనకి, సృజనాత్మకతకు ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్సాగమణి, ,ప్రిన్సి పాల్ పార్వతీ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు, హార్వెస్ట్ విద్యాసంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రమాణాలను పాటిస్తూ బోధించాలన్నారు. విద్యార్థులకు బోధించే పద్ధతిలో పాఠం నేర్పిస్తే జీవితకాలం గుర్తుంటుందని సూచించారు. హార్వెస్ట్" విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్ మాట్లాడుతూ ఒత్తిడిలేని విద్యను అందిస్తూ, బాల్యానికి భరోసాను అందించమే హార్వెస్ట్ విద్యాసంస్థల అభిమతమని, పాఠశాల

## నిర్మలమ్మ పద్దు అదుర్స్
## బీజేపీ రాష్ట్ర నాయకులు

**తాండ్ర వినోద్ రావు**

*ఖమ్మం , ఫిబ్రవరి 1, ప్రభాత వార్త:*



ఉపాధి కల్పన, మధ్యతరగతి ప్రజలే దేశ అభివృద్ధికి కీలకమన్న కేంద్ర ప్రభుత్వం. ఈ బడ్జెట్ మధ్య తరగతికి వరాల జల్లు అని బి జె పి రాష్ట్ర నాయకులు ఖమ్మం ఎం పి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా ఆశా జనకంగా ఉందని, ఒకసారి బడ్జెట్ ని పరిశీలిస్తే మునుపెన్నడు లేని విధంగా దేశ అభివృద్ధే లక్ష్యంగా మధ్యతరగతి కుటుంబాల అభివృద్ధికి బాటలు వేసినట్లు కనిపిస్తుందని తాండ్ర వినోద్ రావు అన్నారు. మధ్యతరగతి ప్రజల కోసం 40వేల గృహాలు బడ్జెట్లో ప్రవేశ పెట్టడం, 12 లక్షల వరకు ఇన్కమ్ టాక్స్ లేకపోవడం, నగరాల అభివృద్ధి కొరకు అర్బన్ చాలెంజ్ ఫండ్ క్రింద లక్ష కోట్లు మంజూరు చేయడం, విద్యుత్ రంగంలో సంస్కరణలు, యువత లో నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం, రైతులకు ఇచ్చే వడ్డీ రాయితీ 5లక్షలకు పెంచడం, కొత్తగా 117 ప్రాంతాలకు విమాన సర్వీసులు ఏర్పాటు చేయడం దానివల్ల దాదాపు 4కోట్ల మందికి విమాన సర్వీస్ వెసులు బాటు కానుందని,క్యాన్సర్ బల్క్ డ్రగ్ తయారీకి పన్ను మినహాయింపు దానివల్ల తగ్గనున్న క్యాన్సర్ మరియు అరుదైన వ్యాధుల ఔషధాల ధరలు, 200 డే కేర్ క్యాన్సర్ కేంద్రాల ఏర్పాటు, పురాతన వ్రాత ప్రతుల సర్వే, డాక్యుమెంటేషన్ కొరకు జ్ఞాన భారతం, 2033 నాటికి ఐదు స్వదేశీ రియాక్టర్ల నిర్మాణం, పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య భీమా ఇలా అనేక అంశాలు ఉన్నాయని అన్నారు .

## వేసవి విద్యుత్ డిమాండ్ మేరకు
## థర్మల్ కేంద్రాలకు బొగ్గు సరఫరా చేయాలి

- రోజుకు 2.6 లక్షల టన్నులకు తగ్గకుండా ఉత్పత్తి, రవాణా జరగాలి
- 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి
- సింగరేణి సీఎండీ బలరాం

*కొత్తగూడెం, ఫిబ్రవరి 1 - ప్రభాతవార్త:*

పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ప్రతీ రోజూ 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. రోజుకు కనీసం 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్‌ను తొలగించాలని, తద్వారా బొగ్గు ఉత్పత్తిని పెంచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవి సమీపిస్తుండటంతో దేశంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏరియాలు కూడా ప్రణాళికాబద్ధంగా ఉత్పత్తిని పెంచాలని సీఎండీ అన్నారు. కర్ణాటక పవర్ కార్పోరేషన్ లిమిటెడ్ నుంచి వస్తున్న డిమాండ్ మేరకు రోజుకు 11 రేకులకు తగ్గకుండా బొగ్గు సరఫరా చేయాలని, అలాగే సింగరేణి తో ఇంధన సరఫరా ఒప్పందాలు ఉన్న అన్ని విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేయాలని స్పష్టం చేశారు. బొగ్గు సరఫరా విషయంలో రైల్వే విభాగంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. కొత్తగూడెం ఏరియా మెరుగైన ఉత్పత్తి సాధించడంపై ఏరియా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్న ఏరియాలు పుంజుకొని పనిచేయాలన్నారు. బొగ్గు ఉత్పత్తి సాధనలో నాణ్యతకు, రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నాణ్యమైన బొగ్గును మాత్రమే వినియోగదారులకు సరఫరా చేయాలని, అలాగే ప్రతీ కార్మికుడు కూడా స్వీయ రక్షణ పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. నాణ్యత, రక్షణ విషయంలో ఏరియాలోని అన్ని స్థాయిల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.



# సుందరమయంగా కలెక్టరేట్ ఆవరణ

**గ్రీనరీ పెంపు, గార్డెనింగ్ తో**

**సరికొత్త రూపును**

**సంతరించుకున్న కలెక్టరేట్**

**జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో**

**కలెక్టరేట్ లో పచ్చదనం**

**ఆహ్లాదకరమైన వాతావరణం**

*ఖమ్మం, ఫిబ్రవరి1(ప్రభాత వార్త :*





ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పచ్చదనం పెంపుకు చర్యలు తీసుకుంటూ ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా గార్డెనింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక శ్రద్ధతో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటులో భాగంగా పూలు, అలంకరణ, వివిధ రకాల మొక్కలను నాటడం జరిగింది. కలెక్టరేట్ లోని ఫౌంటెన్ చుట్టూ, ఆవరణ చుట్టూరా అలంకరణ మొక్కలను నాటడంతో పాటు పూల మొక్కలను కుండీలలో కార్యాలయం ముందు భాగంలో ఉంచడం జరిగింది. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద ఏర్పాటు చేసిన గార్డెనింగ్ లో, పూల కుండీలలో కలెక్టరేట్ కు వచ్చే సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచేలా పోయిన్సెట్టియా రెడ్, మినీ ఇగ్జోర, టోపియరీ ఫికస్ బ్లాక్, అరెకా పామ్, సైకస్, పెన్సిల్ పెయిన్, హెలికోనియా ఆరంజ్, కోలియస్ రెడ్, బ్లాకు ఏరాంతమం, దేనేలియ వేరిగేటెడ్, ట్యూబ్ రోజ్ డబల్ ఫ్లవర్, ట్యూబ్ రోజ్ సింగిల్ ఫ్లవర్, లెమన్ గ్రాస్, క్రీపర్, ఆగ్లోనియ, చైనా బాక్స్, క్రైసాంతిమం, హైబ్రిడ్ రోజ్, రాయల్ పామ్, గోల్డెన్ దురంత, రాదర్ మాచెర వంటి రకాల దాదాపు 12 వేలకు పైగా మొక్కలను ఏర్పాటు చేశారు. కలెక్టరేట్ భవనం మధ్యలో అందమైన ఆకృతిలో పచ్చిక పూల మొక్కలను ఫౌంటేన్ చుట్టూ అద్భుతంగా నాటడం జరిగింది. ఈ గార్డెన్ తో జిల్లా కలెక్టరేట్ సరికొత్త రూపును సంతరించు కుంది. సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద గార్డెనింగ్ తో పాటు కలెక్టర్ ఛాంబర్ ప్రక్కన, ప్రవేశం దగ్గర, కార్యాలయాల వద్ద కుండీలలో మొక్కలను అధికారులు ఏర్పాటు చేశారు.

# ఉపాధ్యాయులకు ఘన సత్కారం

*ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 1, ప్రభాత వార్త:*

డిప్యూటేషన్ లో భాగంగా బదిలీపై వెళ్లిన హిందీ తెలుగు ఉపాధ్యాయులను శనివారం ఖమ్మం అర్బన్ ఖాజీపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నారాయణ ప్రసంగిస్తూ తమ పాఠశాలలో సబ్జెక్టు టీచర్ల కొరత ఉన్నప్పుడు డిప్యూటేషన్ మీద విధుల్లో చేరిన శ్రీ ఎం డి రియాజుద్దీన్ మంజుల తమ పాఠశాలకు ఆపద్బాంధవులుగా నిలిచారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది సాంబమూర్తి గౌసుద్దీన్ నిర్మల సునీత జయరాజు అర్షద్ సరిత పాల్గొన్నారు.

